


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 25 ఏప్రిల్ 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 182
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం


'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, చైత్ర బహుళ ద్వాదశి ఉ.8.25, ఉత్తరాభాద్ర తె.4.19 వరకు, వర్జ్యం మ.2.44 నుంచి 4.15 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.23 నుంచి 9.12 వరకు తిరిగి మ.12.27 నుంచి 1.16 వరకు

## 'ఉగ్రవాదులను మట్టిలో
# కలిపేస్తాం

- ఉగ్రవాదులకు కలలో కూడా ఊహించని శిక్ష ఖాయం
- పహల్గాం ఘటనపై మోదీ స్ట్రాంగ్ వార్నింగ్
- పహల్గాం దాడిపై ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం
- ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారు!
- తొలిసారి ఓ బహిరంగ వేదికపై స్పందించిన ప్రధాని
- దాడికి పాల్పడిన వారు భారీ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరిక



6 లో

ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్ లోని మధుబనిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. "ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం" అని మోదీ అన్నారు.

## ఈ దేశంపై మీకు ప్రేమ లేదా?



7 లో

### మెదక్ ఎంపీ రఘునందన్ ఫైర్

టెర్రరిస్ట్ సంస్థలపై మోడీ ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఉగ్రదాడిపై సోకాల్డ్ సెక్యులర్ మేధావులు ఎందుకు మాట్లాడటం లేదని ఘునందన్ రావు ప్రశ్నించారు. జమ్మూ కశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు.

## భారత్ సుంకాలు తగ్గిస్తుందన్న ట్రంప్



6 లో

- వాణిజ్య ఒప్పందంపై చర్చలు మొదలు

భారత్ సుంకాలు తగ్గిస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. కొన్ని రకాల వస్తువులపై భారత్ సుంకాలు తగ్గించనుందనే విషయం తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఓవల్ ఆఫీస్‌లో పాత్రికేయుల తో ఈమేరకు మాట్లాడారు. అయితే ఏ ఉత్పత్తులపై తగ్గింపు ఉంటుందనేవిషయాన్నిమాత్రం వెల్లడించలేదు.

## పహల్గాం ఉగ్రదాడి రాష్ట్రపతితో అమిత్ షా

### జై శంకర్ కీలక భేటీ




6 లో

పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు నిన్న ప్రకటించిన విషయం తెలిసిందే.

## ప్రపంచానికి దారిచూపేలా
# భారత్ సమ్మిట్

- హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లోని నోవాటెల్ హెూటల్‌లో 25, 26 తేదీల్లో భారత్ సదస్సు
- రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహణ
- 100కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు
- రాహుల్‌గాంధీ, ఖర్గేల కీలకోపన్యాసం



7 లో

తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 25, 26 తేదీల్లో 'భారత్ సదస్సు-2025' నిర్వహించనుంది. ఈ సదస్సులో 100కు పైగా దేశాల నుండి 450 మందికి పైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు భారత్ సమ్మిట్ 2025. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 25, 26 తేదీల్లో'భారత్ సదస్సు-2025' నిర్వహించనుంది. ఈ సమ్మిట్ లో ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి 450 మందికి పైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. అంతేకాక 100కు పైగా ప్రగతిశీల రాజకీయ పార్టీలు, 40 నుంచి 50 మంది వరకు మంత్రులు, మరో 50 మంది వరకు ఎంపీలు, సెనేటర్లు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. అయితే తాజాగా భారత్ సమ్మిట్ 2025 కు తగిన ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.



సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


## ఏఐ వినియోగించినా
# మానవీయకోణం ముఖ్యం

- టెక్నాలజీ వినియోగంతో రియల్‌టైమ్‌లో సేవల డెలివరీ
- స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత... త్వరలో భారీ డేటా లేక్ ఏర్పాటు
- ఏఐ వర్క్‌షాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు
- సచివాలయంలో రెండు రోజులపాటు జరగనున్న సదస్సు

పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చని... ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశ పెట్టాల్సి ఉందన్నారు. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలని... రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి అన్నారు.




2 లో

## ఉగ్రవాదాన్ని ఉపేక్షించకూడదు



3 లో

- పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులే అమాయకులపై కాల్పులు జరిపారు
- ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు
- ఉగ్రవాదులు పాకిస్తాన్ ఏజెంట్లే
- వారిపై ప్రధాని కఠిన చర్యలు తీసుకోవాలి
- జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్


## స్థానిక సంస్థలు ప్రభుత్వాలుగా మారాలి

- ఆర్థిక, రాజకీయ, సామాజిక పటుత్వం అవసరం
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో సమూల మార్పులు
- మంగళగిరిలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్



2 లో

## అంతా ఇంతే!




మీతో కలవడానికి ఆయన కూడా ఆసక్తితో ఉన్నట్టున్నారు సార్

## 42 శాతం రిజర్వేషన్లు
# అమలు చేయాల్సిందే

- ప్రధానిని కలిసి రాష్ట్ర ప్రతినిధులు బీసీ రిజర్వేషన్‌ను ఒప్పించాలి
- కామారెడ్డి డిక్లరేషన్‌లో ఆరు నెలల్లో అమలు చేస్తామన్నారు
- బీసీ ఇంటలెక్షన్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు
- బీసీ రిజర్వేషన్ల అమలుకై లక్షలాది మందితో సభలు ఏర్పాటు చేసి బీసీలను చైతన్య పరుస్తాం
- బీసీ బిల్లు ఆమోదం పొందడానికి అన్ని వర్గాల మద్దతు కూడగడతాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని బీసీ మేధావులు రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఒక మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి గణేశా చారి బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ అధ్యక్షత వహించారు.




7 లో

## బలమైన భారత్ నిర్మించడానికి ఉక్కు సంకల్పం



6 లో

- 2047 నాటికి లక్ష్యాలను సాధిస్తామన్న ప్రధాని మోడీ
- 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగటం ఖాయం
- మన భారత ఆర్థిక వ్యవస్థలో ఉక్కురంగానిది ప్రధాన భూమిక
- ఇండియా స్టీల్ 2025 సదస్సులు ప్రధాని మోడీ

## భూమి అంటేనే
# ఆత్మగౌరవం

- భూమి వివాదాల అంశాల పరిష్కారానికే భూ భారతి చట్టం
- ధరణితో రైతులకు నష్టం జరిగింది
- కాంగ్రెస్ ప్రభుత్వం అందుకోసమే నూతన చట్టం తెచ్చింది
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



3 లో

భూమి అంటేనే అత్మగౌరవమని, భూ వివాదాల పరిష్కారానికే భూభారతి చట్టం తీసుకువచ్చినట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గురువారం హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల కేంద్రంలో కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం భూ భారతి - 2025 పై రైతు అవగాహన సదస్సు జరిగింది.




# వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అమరావతి నిర్మాణం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మే 2వ తేదీన ఇక్కడ పర్యటించనున్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ ధ్రువీకరించారు. ప్రధాని పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లపై మంత్రి ఈరోజు అధికారులతో సమీక్ష నిర్వహించారు. సభా వేదిక ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని కూడా వారు పరిశీలించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ప్రధాని పర్యటన ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రధాని పర్యటన కేవలం గంటన్నర మాత్రమే ఉంటుందని, భద్రతా కారణాల దృష్ట్యా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రధాని కాన్వాయ్ సాఫీగా సాగేందుకు 8 మార్గాలను గుర్తించామని, సభకు వచ్చే వాహనాల పార్కింగ్ కోసం 11 ప్రాంతాలను సిద్ధం చేస్తున్నామని మంత్రి వివరించారు. గత ఐదేళ్లలో ఇబ్బందులు పడిన అమరావతి రైతులలో కొందరిని (కనీసం ముగ్గురు, నలుగురిని) ప్రధాని సమక్షంలో సన్మానించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భావిస్తున్నారని నారాయణ పేర్కొన్నారు. అదనపు ల్యాండ్ పూలింగ్ విషయంపై స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చిస్తున్నామని, ప్రజల అంగీకారంతోనే పూలింగ్ ఉంటుందని, లేనిపక్షంలో భూసేకరణ గురించి ప్రభుత్వం ఆలోచిస్తుందని ఆయన అన్నారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు అమరావతి నిర్మాణాన్ని చేపడుతున్నారని మంత్రి నారాయణ తెలిపారు.

## ఏఐ వినియోగించినా

# మానవీయకోణం ముఖ్యం

● టెక్నాలజీ వినియోగంతో రియల్‌టైమ్‌లో సేవల డెలివరీ ● స్మార్ట్ పాలనకు ప్రాధాన్యత... త్వరలో భారీ డేటా లేక్ ఏర్పాటు ● ఏఐ వర్క్‌షాప్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ● సచివాలయంలో రెండు రోజులపాటు జరగనున్న సదస్సు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్‌కు ప్రాధాన్యత ఇస్తూనే, ప్రజలకు సేవల విషయంలో మానవీయకోణం చూపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏఐ ఆధారిత స్మార్ట్ వ్యవస్థ ఏర్పాటుతో రియల్ టైమ్‌లో సేవలు అందించవచ్చని... ఇందుకోసం పాత విధానాల స్థానంలో నూతన సాంకేతికతను ప్రవేశ పెట్టాల్సి ఉందన్నారు. టెక్నాలజీ అనేది ప్రజల కోసం ఉపయోగపడాలని... రాష్ట్రంలో భారీ డేటా లేక్‌ను ఏర్పాటు చేయడంపై దృష్టి పెట్టామని ముఖ్యమంత్రి అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అంశంపై గురువారం సచివాలయంలో ఉన్నతాధికారులతో జరిగిన వర్క్‌షాప్‌ను ప్రారంభించి, ముఖ్యమంత్రి ప్రసంగించారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు.

**ఇంటర్నెట్ కోసం ఎదురుచూసిన రోజులవి :**

2 ఇంటర్నెట్ కోసం ఎదురుచూసిన రోజుల నుంచి డేటా ఆధారిత పాలన దిశగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దిన నేటి వరకు తన ప్రయాణాన్ని ముఖ్యమంత్రి గుర్తు చేసుకున్నారు. 30 ఏళ్లనాడు చేసిన ప్రయత్నంతో నేడు ఏపీ టెక్నాలజీలో కీలకంగా ముందుందని ప్రస్తావించారు. మన ప్రభుత్వ వ్యవస్థల్లో మేధాసంపత్తి ఉన్నవారు ఉన్నప్పటికీ ఇంకా పాత విధానాలు అనుసరిస్తున్నారని... పాలనలో తీరు మారాలన్నారు.

**వేగంగా భూరికార్డుల డిజిటలైజేషన్ :**

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, వినతుల్లో అధికంగా 75 శాతం భూసంబంధితమైనవే ఉన్నాయని, ఈ సమస్య పరిష్కారానికి త్వరితగతిన భూ రికార్డుల డిజిటలైజేషన్ చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఒకప్పుడు ఇస్రో ఉపగ్రహ ప్రయోగాలను ఆశ్చర్యంగా చూశామని, ఇప్పుడు మన స్టార్టప్‌లు రూ.30 కోట్లతో ఉపగ్రహాలను తయారు చేస్తున్నాయని, దీంతో ప్రపంచం మనవైపు గర్వంగా చూస్తోందన్నారు. ఈ వర్క్‌షాప్ దేశానికి ఒక నమూనాగా నిలుస్తుందని, డిజిటల్, డైనమిక్, ప్రజల కోసం పని చేసే పాలనకు ఇది ఆరంభమని ముఖ్యమంత్రి అన్నారు.

**రెండు రోజుల పాటు వర్క్‌షాప్ :**

రెండు రోజుల పాటు జరిగే వర్క్‌షాప్‌లో గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చ జరుగుతుంది. ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ జరుగుతాయి. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్‌ను అధికారులు పరిశీలిస్తారు. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృఎత పరచవచ్చు అనే దానిపై ప్రజంటేషన్ ద్వారా నిపుణులు విశ్లేషిస్తారు. వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృఎద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని వివరిస్తారు. వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు హాజరుకాగా, రెండోరోజు విభాగాధిపతులు పాల్గొంటారు. ఈ వర్క్‌షాప్‌కు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్, వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాష్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్ హజరయ్యారు.

# స్థానిక సంస్థలు ప్రభుత్వాలుగా మారాలి

● ఆర్థిక, రాజకీయ, సామాజిక పటుత్వం అవసరం ● స్వయంప్రతిపత్తి, స్వావలంబనతో ముందుకు సాగాలి ● పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల్లో సమూల మార్పులు ● రాజకీయాలకు అతీతంగా పంచాయతీలకు నేరుగా నిధులు ● ఉపాధి కూలీలను ఇక మీదట ఉపాధి శ్రామికులుగా పిలుద్దాం ● పంచాయతీల స్థలాలు, ఆస్తులు, భవనాలకు ఆడిట్ జరగాలి ● ప్రతి పంచాయతీలో జాతీయ సమగ్రతా ప్రాంగణం, స్థూపం నిర్మించేలా ప్రణాళిక ● నేనెప్పుడూ గ్రామీణ మనస్తత్వం ఉన్న సగటు వ్యక్తినే ● మంగళగిరిలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవంలో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గ్రామ పంచాయతీలు బలంగా ఎదగాలి. ఆర్థిక, సామాజిక, రాజకీయ సమన్వయంతో ఐక్యంగా పని చేయాలి. అన్ని రంగాల్లో స్వయం ప్రతిపత్తిని సాధించాలి. అభివృఎద్ధి, ఆకాంక్షలు కలగలిపి స్వర్ణ గ్రామాలుగా వెలగాలి అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షించారు. పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు అన్న మహాత్ముడి మాటకు అనుగుణంగా పల్లెలు జాతీయ సమగ్రతకు, సుస్థిరతకు కూడా మూల కేంద్రాలు కావాలి అన్నారు. స్థానిక సంస్థలు అన్ని రంగాల్లో స్వావలంబన సాధించి స్థానిక ప్రభుత్వాలుగా మారేలా ప్రతి ఒక్కరూ కృఎషి చేయాలని, దానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు పాల్గొన్నారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృఎద్ధి శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ నాకు పల్లెలు అంటే ప్రాణం. పల్లెల్లో బతకాలని బలంగా ఉండేది. కానీ సాధ్యపడలేదు. కూటమి ప్రభుత్వంలో చాలా ఇష్టంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృఎద్ధి శాఖలను చేపట్టాను. శాఖలను తీసుకున్న తర్వాత 2 నెలల పాటు సమగ్ర పరిశీలన చేసిన తర్వాత అధికారుల సమావేశంలో నేను చెప్పింది ఒక్కటే.. పంచాయతీరాజ్, గ్రామీణాభివృఎద్ధి శాఖల్లో ఏ పనికి ఏ నిధుల కేటాయింపు జరిగిందో అది పక్కాగా దానికే ఖర్చు చేయాలి. పారదర్శకంగా పనులు జరగాలి అని చెప్పాను. ఎలాంటి మళ్లింపులు, వృఎధా ఖర్చులు లేకుండా పల్లెల్లో సౌకర్యాలు, వసతులు సమకూరాలి అని చెప్పాను. దాని ప్రకారమే ఇప్పుడు పనులు జరుగుతున్నాయి.

**నిబంధనల మేరకు పారదర్శకంగా బదిలీలు**

అలాగే పీఆర్, ఆర్.డి. శాఖల్లోని సిబ్బంది బదిలీలు ఎన్నడూ జరగనంత పారదర్శకంగా జరిపాం. సిఫార్సులకు, అవినీతికి తావు లేకుండా బదిలీలను పక్కాగా జరిపాం. మంత్రులు, ఎమ్మెల్యేల సిఫార్సులు ఉన్నప్పటికీ నిబంధనలను అనుసరించి మాత్రమే బదిలీలు చేశాం. సమర్థత ఉన్నా నిర్లక్ష్యం కాబడిన ఉద్యోగులను, అధికారులకు తగిన సమున్నత అవకాశాలు ఇచ్చేలా ప్రణాళికతో ముందుకు వెళ్లాం. పంచాయతీరాజ్, గ్రామీణాభివృఎద్ధి శాఖల్లో సమూల మార్పులు తీసుకొచ్చాం. దీని ఫలితమే సమష్టి కృఎషితో పనులు పల్లెలలో వేగంగా జరుగుతున్నాయి. దీనిని ముందుకు తీసుకెళ్లడంలో ఎంతో కృఎషి చేస్తున్న పంచాయతీరాజ్, గ్రామీణాభివృఎద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృఎద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృఎష్ణతేజ కి ప్రత్యేక కృఎతజ్ఞతలు తెలువుతున్నాను. పనులను వేగవంతంగా పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు సంబంధించిన బిల్లులు కూడా త్వరలోనే అందుతాయి. కేంద్రంలో కొన్ని ఆర్థికపరమైన అంశాల వల్ల ఆలస్యం అయింది. అవి త్వరలోనే తీరుతాయి. నాకు పాలనపరమైన అనుభవం లేకున్నా, ప్రజలకు మేలు చేయాలనే త్రికరణ శుద్ధి ఉంది.

**రాజకీయాలకు అతీతంగా నిధులు అందిస్తున్నాం**

గ్రామ పంచాయతీలు గతంలో కులాలు, రాజకీయాలు, వర్గపోరుతో సతమతం అయ్యేవి. దీన్ని క్రమంగా అధిగమిస్తున్నాం. గ్రామ పంచాయతీలకు రాజకీయాలకు అతీతంగా నిధులు అందిస్తున్నాం. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే గ్రామ సర్పంచుల ఆత్మగౌరవం నిలిపేలా జాతీయ పండుగల నిధులను పెంచాం. 70 నుంచి 80 శాతం విపక్ష పార్టీల సర్పంచులు ఉన్నప్పటికీ రూ.100లు ఉన్న నిధుల్ని రూ.10 వేలు, రూ.250 లు ఉన్న పంచాయతీలకు రూ.25 వేలు చేశాం. స్థానిక సంస్థల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలకు తగిన గౌరవం ఇస్తున్నాం. దాన్ని కొనసాగిస్తాం.

**గత ప్రభుత్వం పంచాయతీలను నిర్లక్ష్యం చేసింది**

గత అయిదేళ్ల ప్రభుత్వ హయాంలో ఎప్పుడు ఇంత ఘనంగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం జరగలేదు. అసలు ఇలాంటి దినోత్సవం ఉందని కూడా చాలామంది మర్చిపోయారు. పంచాయతీల నిధులను గత ప్రభుత్వం ఇష్టానికి వాడేసింది. గ్రామాభివృఎద్ధిని నిర్లక్ష్యం చేసింది. కూటమి ప్రభుత్వ వచ్చిన వెంటనే ఆర్థిక సంఘం పెండింగ్ నిధులు, రావాల్సిన నిధులను డైరెక్టుగా పంచాయతీల ఖాతాల్లో వేశాం. రూ.1,121 కోట్ల 15వ ఆర్థికం సంఘం నిధులను అందించడం గొప్ప విషయం. ఆర్థికంగా పంచాయతీలను బలోపేతం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. పంచాయతీల స్వయం సమృఎద్ధి సాధించి ముందుకు సాగేలా ప్రణాళిక రచిస్తున్నాం.

**ఉపాధి కూలీ అనొద్దు.. ఉపాధి శ్రామికుడు లేదా నేస్తంగా పిలవండి**

ఉపాధి హామీ పథకంలో పని చేసే వారిని కూలీలు అని పిలవడం కాస్త ఇబ్బందిగా ఉంది. గ్రామాల అభివృఎద్ధిలో చోదకులుగా పని చేస్తున్న వారిని అలా పిలవడం అంత బాగా లేదు. కూలీ అనే పదం బ్రిటీషు వారి భారతీయులతో వెట్టి చాకిరీ చేయించుకునేందుకు ఉపయోగించిన పదం. దాన్ని ఇప్పుడు మనం ఉపయోగించడం సమంజసం కాదు. కూలీ అంటేనే చాకిరీ చేసే వారుగా అనిపిస్తుంది. ఇక నుంచి ఉపాధి శ్రామికులు లేదా నేస్తాలుగా వారిని పిలుద్దాం. దీన్ని రాష్ట్రంలోని అధికారులకు తెలియజేయాలని ఉన్నతాధికారులను కోరుతున్నాను. కూటమి ప్రభుత్వం 9 నెలల్లోనే పంచాయతీరాజ్, గ్రామీణాభివృఎద్ధి శాఖల్లో రూ.10,669 కోట్ల పనులు జరిగాయి. 13,326 గ్రామసభల్లో తీసుకున్న నిర్ణయాలను చక్కగా అమలు చేశాం. 4 వేల కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు, 21,564 గోకులాలు, 12,950 నీటి తొట్టెలు, 20,286 ఫాం పాండ్స్ ను అతి తక్కువ కాలంలో పూర్తి చేయడం మనందరి సమష్టి కృఎషికి నిదర్శనం. దీంతోపాటు పంచాయతీరాజ్ వ్యవస్థను గిరిజన గ్రామాల్లోనూ విస్తరించడం ఓ గొప్ప ముందడుగు. అడవి తల్లి బాట కార్యక్రమంలో భాగంగా రూ.1,005 కోట్లతో 1069 కిలోమీటర్ల మేర రోడ్లను వేసి, డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ సాకారానికి ముందడుగు వేస్తున్నాం. గిరిజన గ్రామాల్లో సమర్థవంతంగా సంస్కరణలు అమలు చేస్తున్నాం.

**కలప పెంచుదాం.. దేశానికి సేవ చేద్దాం**

భారతదేశం ఏటా రూ.20 వేల కోట్ల కలపను దిగుమతి చేసుకుంటోంది. దీనివల్ల విదేశీ మారకద్రవ్యం ఖర్చు అవుతోంది. పంచాయతీల్లో కలపను పెంచేలా ఓ ప్రణాళికను అమలు చేయనున్నాం. దేశ అవసరాలకు ఈ కలపను దేశీయంగానే అందించే ఏర్పాటు చేస్తే ఇటు పంచాయతీలకు ఆర్థిక వృఎద్ధితోపాటు విదేశీ మారకద్రవ్యం ఖర్చు చేయకుండా కాపాడి దేశసేవ చేసిన వాళ్లమవుతాం. దీనికి సంబంధించి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు త్వరలోనే మార్గదర్శకాలు అందుతాయి. పంచాయతీల్లో విలువైన ఖాళీ స్థలాల్లో కలపను పెంచేందుకు ప్రోత్సహిస్తాం. దీనివల్ల పంచాయతీలకు పచ్చదనంతో పాటు ఆదాయం కూడా సమకూరుతుంది. భారతదేశాన్ని దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఎగుమతి చేసే దేశంగా మార్చడమే లక్ష్యం. పంచాయతీలకు గతంలో ఆదాయం ఆధారంగా గ్రేడింగ్ ఇచ్చేవారు. దాన్ని తొలగించి జనాభా ఆధారంగా గ్రేడింగ్ ఇచ్చే ఏర్పాట్లు చేశాం. పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూళ్లు పెరిగాయి. 9 నెలల్లో రూ.800 కోట్ల ఇంటి పన్నులు వసూలు అయినట్లు లెక్కలు చెబుతున్నాయి.

**పంచాయతీల స్థలాలకు ఆడిట్ జరగాలి**

పంచాయతీలు స్వాతంత్రంగా, స్వయం ప్రతిపత్తి సాధించాలంటే భవిష్యత్తు అవసరాలకు భూమి అవసరం. నేను ఇటీవల రైల్వే కోడూరు నియోజకవర్గం, మైసూరవారి పల్లెకు వెళ్లినపుడు ఆ గ్రామంలో క్రీడా స్థలం ఏర్పాటు కోసం అసలు పంచాయతీ వద్ద భూమి లేదని చెప్పారు. నాకు ఆశ్చర్యం కలగింది. తర్వాత మైసూరవారి పల్లెకు క్రీడా స్థలం కోసం నా సొంత నిధులతో ప్రయివేటు స్థలం కొనుగోలు చేసి అందించాను. అసలు పంచాయతీకి భూమి లేకుంటే భవిష్యత్తు అవసరాలకు, అభివృఎద్ధిలో ఎలా ముందుకు వెళ్లగలం..? దీనిపై ఉన్నతాధికారులు దృఎష్టి సారించాలి. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీలకు సంబంధించి భూములపై సమగ్ర ఆడిట్ జరగాలి. ఆస్తులు, భవనాలు, అన్యాక్రాంతం అయిన భూములు, ఆస్తులు అన్నింటిపై సమగ్ర ఆడిట్ చేసేలా ఓ ప్రణాళిక రూపొందించండి. పంచాయతీల భవిష్యత్తు అవసరాలకు ఇది చాలా ఉపయోగపడుతుంది. దీనిలో ఏవైనా రాజకీయ ప్రమేయాలు, సిఫార్సులు ఉంటే నేను చూసుకుంటాను. రాజకీయ అడ్డంకులు కనుక వస్తే నేను అండగా ఉంటాను.

**గ్రామాల్లో జాతీయ సమగ్రత ప్రాంగణాలు, స్థూపాలు**

గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలే కాదు.. జాతి సమగ్రతకు నిండు రూపాలు కావాలి. కాశ్మీర్ లో పేలిన తూటా దేశాన్ని కన్నీరు పెట్టేలా చేసింది. ప్రతి ఒక్కరూ ఆవేదన చెందారు. ప్రతి గ్రామంలోనూ ఎవరెవరివో విగ్రహాలు పెడుతున్నారు. అలా కాకుండా ప్రతి పంచాయతీలోనూ ఓ జాతీయ సమగ్రత ప్రాంగణం ఉండాలి. దానిలో జాతీయ సమగ్రత స్థూపం ఉండాలి. అది వేయి గజాల్లో పెడతారా..? రెండొందల గజాల్లో పెడతారా అనేది ఉన్నతాధికారులు ఆలోచించాలి. ఈ ప్రాంగణంలో దేశం కోసం, దేశ ఐక్యత కోసం పనిచేసి వారి ప్రతిరూపాలు ఉండాలి. అక్కడకు వస్తే దేశ భక్తి ఉప్పొంగేలా ప్రాంగణాలు పనిచేయాలి. దీనిపై సమగ్ర ప్రణాళికతో, శ్రద్ధతో ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలి. దేశం కోసం ఆలోచించే వ్యక్తులు, సమూహాలు చాలా అవసరం. వాటిని గ్రామాల నుంచే పెంపొందించే కార్యక్రమంగా దీన్ని చేపట్టాలి. దీనిపై ఉన్నతాధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తే, నేను కేబినెట్ భేటీలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృఎష్టికి తీసుకెళ్తా. అవసరం అయితే గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ తో చర్చిస్తాను. అలాగే సర్పంచులకు సంబంధించి గౌరవ వేతనాలు పెంచాలని కోరారు. అలాగే ఇతర సమస్యలను నా దృఎష్టికి తీసుకొచ్చారు.

# ప్రధాని మోడీ పైనే ఆశలు

● మే 2న అమరావతి రాక ● ఆహ్వానించేందుకు రేపు ఢిల్లీకి సీఎం చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి అభివృఎద్ధి ఆశలన్నీ ప్రధాని నరేంద్ర మోడీపైనే కానవస్తున్నాయి .మే 2 న ఆయన అమరావతికి రానున్నారు. ఈ మేరకు ప్రధాని పర్యటనకు సంబంధించిన షెడ్యూలు ఖరారు అయింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయన్ను ఆహ్వానించేందుకు శుక్రవారం ఢిల్లీ వెళుతున్నారు. మే 2న మధ్యాహ్నం 3 గంటలకు ప్రధాని మోడీ గన్నవరం ఎయిర్ పోర్ట్ కు చేరుకుంటారు . సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు పలువురు కేంద్ర , రాష్ట్ర మంత్రులు తదితర కూటమి నాయకులు ప్రధానికి స్వాగతం పలకనున్నారు. గన్నవరం విమానాశ్రయం నుంచి నేరుగా రాష్ట్ర సెక్రటేరియట్ కు చేరి అక్కడ స్వల్ప విరామం తీసుకుంటారు. అక్కడి నుంచి ఒకటి 1.1 కిలోమీటర్ల దూరంలో గల సభాస్థలి వరకు రోడ్ షో నిర్వహిస్తారు.సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు అంటే గంటపాటు జరిగే సభా కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. ఈ కార్యక్రమంలో దాదాపు లక్ష కోట్ల రూపాయల అభివృఎద్ధి పనులకు మోడీ శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర మంత్రులు నారాయణ ,పయ్యావుల కేశవ్, కొల్లు రవీంద్ర తదితరులతో ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీ ద్వారా ప్రధాని సభా కార్యక్రమాన్ని పర్యవేక్షింప చేస్తున్నారు. కోటి ఆశల నేపథ్యంలో జరిగే ప్రధాని సభను విజయవంతం చేసి శభాష్ అనిపించుకోవడానికి కూటమి ప్రభుత్వం తహతహలాడుతుంది. దాదావు 5 లక్షల మంది ఈ సభకు హాజరయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు .యువనేత నారా లోకేష్ ఈ కార్యక్రమాలపై ప్రత్యేక దృఎష్టి సారించి అణువు అణువును పరిశీలిస్తున్నారు .ఇదిలా ఉండగా అమరావతికి ప్రధాని నరేంద్ర మోడీ రాకపై రాష్ట్ర ప్రజలు అమితమైన ఆశలు పెంచుకుంటున్నారు. కూటమినేతలు ఆ విధంగా విస్తృఎత ప్రచారం నిర్వహిస్తున్నారు. లక్ష కోట్ల రూపాయల అభివృఎద్ధి పనులకు శంకుస్థాపన చేసే ప్రధాని మోడీ మరో రెండు లక్షల కోట్ల రూపాయల అభివృఎద్ధి పనులకు ఖచ్చితమైన హామీ ఇవ్వరున్నారు .మొత్తంగా ఈ మూడు లక్షల కోట్ల రూపాయలు అభివృఎద్ధి పనులు రాష్ట్ర రాజధాని అమరావతిలో ఈ నాలుగేళ్లలో పూర్తి చేయాలనే తలంపుతో ఉన్నారు. ఈ పరిణామాలు రాష్ట్ర అభివృఎద్ధికి దోహదపడే విధంగా ఉన్నప్పటికీ మరోపక్క కూటమి కలయికపై పెదవి విరువు కనిపిస్తోంది. 2014 నాటి పరిణామాలు వునరావతం అయితే పరిస్థితి ఏమిటనే అనుమానాలు జనాల్లో వ్యక్తమవుతున్నాయి .రాష్ట్ర విభజన తర్వాత ఏర్పడ్డ నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణ శంకుస్థాపనకు అప్పట్లో ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా హాజరైన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో ఇప్పటి మాదిరిగానే టిడిపి జనసేన బిజెపితో కలిసి పోటీ చేశాయి. ఆ నేపథ్యంలో అమరావతి శంకుస్థాపనకు విచ్చేసిన ప్రధాని మోడీ ఢిల్లీ నుంచి నీళ్లు .. మట్టి తీసుకు రావడం తీవ్ర చర్చినీయాంశ మయింది .తదుపరి తీవ్ర విమర్శలకు దారితీసింది. 2014 ఎన్నికల్లో కలిసి పోటీ చేసిన ఈ మూడు పార్టీలు తదుపరి రెండేళ్లకే విడిపోవడం జరిగింది .మూడు పార్టీలది మూడు దారులు కావడంతో ఒకరిపై ఒకరు విమర్శించుకోవడం రాష్ట్ర ప్రజలకు రుచించలేదు .ప్రత్యేక హోదా కేటాయించక పోయినా కనీసం రైల్వే జోన్ ఏర్పాటు , పోలవరం ప్రాజెక్టుకు నిధులు అమరావతి రాజధాని ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సాహం కేంద్రం నుంచి లభిస్తుందని ఆశించారు. కాని వారి కలయిక బెడిసి కొట్టడంతో రాష్ట్ర అభివృఎద్ధికి కేంద్ర సహకారం ఏ మాత్రం లభించలేదు. ఈలోగా 2019 ఎన్నికలు రావడం ఎన్నికల్లో వైసిపి గెలుపొందడంతో కేంద్ర సాయం రాష్ట్రానికి అరకొరగానే దక్కింది. ఈ నేపథ్యంలో తిరిగి 2024 ఎన్నికల్లో మళ్ళీ మూడు పార్టీలు జతకట్టడం ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడంతో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి . ఇప్పటికే పోలవరం ప్రాజెక్టు పూర్తికి నిధులు కేటాయించడం రైల్వే జోన్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన కేంద్రం విశాఖ ఉక్కు విషయంలోనూ సానుకూలంగానే వ్యవహరిస్తుంది.



# మోడీనే దేశ ఇంటర్నల్ టెర్రరిస్ట్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇవాళ కశ్మీర్లోని పహల్గాంలో జరిగిన తీవ్రవాద దాడి, ప్రధాని మోడీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ దేశ ఇంటర్నల్ టెర్రరిస్ట్ ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ఇండియా నిఘా వ్యవస్థలను మోడీ వ్యవస్థలుగా మార్చారని ఆరోపించారు. ఇండియా ఇంటలిజెన్స్ అంతా మోడీ కోసం పని చేస్తుందన్నారు. మోడీ కి వ్యతిరేకంగా మాట్లాడే వాళ్ళ గొంతు నొక్కేందుకు నిఘా వ్యవస్థ పని చేస్తుందని విమర్శలు గుప్పించారు. ఈ ఘటన కు బాధ్యులు మోడీ,అమిత్ షా అన్నారు. వీళ్లిద్దరూ తక్షణం రాజీనామా చేయాలన్నారు. పహల్గాంలో జరిగింది మనం దేశం మీద జరిగిన దాడి అని షర్మిల తెలిపారు. దేశంలో శాంతి భద్రతలు గొప్పగా ఉన్నాయని మోడీ ఒక క్యాంపెయిన్ నడిపారని, పెద్ద పెద్ద బోర్డులు పెట్టారని షర్మిల తెలిపారు. ఇది చూసి ఏటా 2 కోట్ల మంది కాశ్మీర్ కి వెళ్తుంటారన్నారు. ఇలాంటి ప్రాంతంలో సెక్యూరిటీ లోపం ఎందుకని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి భద్రత లోపమే అన్నారు. టూరిస్టులపై కాల్పులు జరుపుతుంటే ఆర్మీ వాళ్ళు లేనే లేరన్నారు. ఒక కన్ను వేసి ఉంచే వాళ్ళు లేనే లేరని షర్మిల తెలిపారు. ప్రొటెక్షన్ కోసం ఉండే సెక్యూరిటీ కూడా లేదన్నారు. ఇంతమంది చనిపోయారు అంటే ప్రభుత్వ లోపమే అన్నారు. ఉగ్రవాదం కంట్రోల్ చేయాల్సిన బాధ్యత బీజేపీ పై ఉందన్నారు. మోడీ చౌకిదార్ అని చెప్పుకుంటున్నారని, ఇదేనా చౌకిదార్ తనం అని నిలదీశారు. ఈ ఘటనకు అమిత్ షా, మోడీ బాధ్యత వహించాలన్నారు. దీనికి బాధ్యతగా వీళ్లిద్దరూ రాజీనామాలు చేయాలన్నారు. ఇది ఇంటలిజెన్స్ ఫెయిల్యూర్ అన్నారు. ఇవ్వాళ దేశ నిఘా వ్యవస్థ దేశం కోసం పని చేయడం లేదని, ఇండియా ఇంటలిజెన్స్ అంతా బీజేపీ కి వ్యతిరేకంగా ఉన్నా వాళ్ల మీద వాడుతున్నారని షర్మిల ఆరోపించారు. బీజేపీ మీద వ్యతిరేకంగా మాట్లాడే వాళ్ళ మీద వాడుతున్నారన్నారు. ఇంత ఘోరంగా సెక్యూరిటీ విఫలం కావడం దారుణం అన్నారు. వీళ్లకు అధికారంలో ఉండే హక్కు లేదన్నారు. వీళ్ళు దేశానికి చౌకిదార్ కాదు..బీజేపీ కి చౌకీదార్లు అన్నారు. ఈ దేశ దర్యాప్తు వ్యవస్థలను సొంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారని ఆరోపించారు. నిఘా వ్యవస్థ బలం అంతా మోడీ కోసం పని చేస్తుందని, దేశ భద్రతను గాలికొదిలేశారని ఆరోపించారు. ఈ ఘటనలో ఒక ముస్లిం కూడా చనిపోయారని, దేశంలో ఉన్న ముస్లింలను చెడ్డవాళ్ళు అని చూపించే ప్రయత్నం చేస్తున్నారని షర్మిల ఆరోపించారు. మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని విమర్శించారు. ఈ దేశంలో మతం పేరుతో యుద్ధం చేస్తున్నారని,ఈ దేశంలోనే ఇంటర్నల్ గా భద్రత లేదన్నారు. అన్ని మతాలు సమానం అనే పరిస్థితి లేదని, ఇలాంటి పరిస్థితుల్లో తీవ్రవాదులకు అవకాశం ఇచ్చినట్లు అవుతుందన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ గౌరవ సలహాదారుడిగా డి.ఆర్.డి.ఓ మాజీ చైర్మన్ జి.సతీష్ రెడ్డి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏరో స్పేస్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ కి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డి.ఆర్.డి.ఓ మాజీ చైర్మన్ డాక్టర్ జి.సతీష్ రెడ్డి కు విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రాష్ట్రానికి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో డిఫెన్స్, ఏరో స్పేస్ పరిశ్రమలు రావాలని ఎంపి కేశినేని శివనాథ్ ఆకాంక్షించారు. మంగళగిరి ఎ.పి.ఐ.ఐ.సి కార్యాలయంలో గురువారం డాక్టర్ జి.సతీష్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపి కేశినేని శివనాథ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ డి.ఆర్.డి.ఓ మాజీ చైర్మన్ జి.సతీష్ రెడ్డి అనుభవాన్ని రాష్ట్రానికి ఉపయోగపడే విధంగా ఏరో స్పేస్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ కి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడిగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ధన్యవాదములు తెలిపారు. గత ఎనిమిది నెలల్లో రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తీసుకురావటం జరిగిందన్నారు. రాష్ట్రానికి డిఫెన్స్ పరిశ్రమలను రాష్ట్రంలో ప్రోత్సహించేందుకే సతీష్ రెడ్డి కి ఈ బాధ్యతలు అప్పగించటం జరిగిందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు విషయంలో డిఫెన్స్, ఏరోస్పేస్ రంగాలకు చెందిన పరిశ్రమలకు మంచి భవిష్యత్తు వుంటుందన్నారు. అమరావతి లో క్రికెట్ స్టేడియానికి స్పోర్ట్స్ సిటీతో పాటే స్థలం కేటాయింపు జరుగుతుంది. స్థలం కేటాయింపు జరిగిన వెంటనే రెండు సంవత్సరాల్లో క్రికెట్ స్టేడియం పూర్తి చేస్తామని ఎంపి కేశినేని శివనాథ్ ఒక ప్రశ్నకు సమాదానం చెప్పారు. అంతకు ముందు జి.సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఏరో స్పేస్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ఇండస్ట్రీ హబ్ కి తనని గౌరవ సలహాదారుడిగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కృఎతజ్ఞతలు తెలిపారు. ఎంపి కేశినేని శివనాథ్ మెంబర్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హోమ్, డిఫెన్స్ లో వుంటూ నేషనల్ లెవల్ లో రకరకాల ఇండస్ట్రీయలిస్టులను కలిసి రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు.వీరందరి సహకారంతో చాలా తర్వగా పారిశ్రామికంగా అభివృఎద్ధి పర్చేందుకు కృఎషి చేస్తానని తెలిపారు.

## ఎన్టీఆర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్‌గా డా. పుల్లల చంద్రశేఖర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎన్టీఆర్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ గా డా. పుల్లల చంద్రశేఖర్ నియమితులయ్యారు. వైద్యునిగా 35 ఏళ్ల సర్వీస్ లో ఎంతో మందికి కార్డియాక్ పేషెంట్లకు ప్రాణం పోశారు. 2003లో డాక్టర్ పి. చంద్రశేఖర్ కర్నూలు మెడికల్ కాలేజీ కార్డియాలజీ విభాగం హెడ్ గా బాధ్యతలు స్వీకరించడంతో ఈ విభాగం స్వర్ణయుగం ప్రారంభమైంది. 2003లో డాక్టర్ పి. చంద్రశేఖర్ ప్రారంభించిన కర్నూలు హార్ట్ ఫౌండేషన్, ప్రజల ప్రయోజనం కోసం ప్రజారోగ్య అవగాహన కార్యక్రమాలు ఉచిత ఆరోగ్య శిబిరాలను నిర్వహిస్తోంది. 2008లో హెడ్ గా చేసిన అనేక ప్రయత్నాలు తర్వాత ఇన్వేసివ్ కార్డియాక్ క్యాత్‌లాబ్ ప్రారంభం, ఈ ప్రాంతంలోని పేద ప్రజలకు సేవలను విస్తరించడానికి మార్గం సుగమం చేసింది. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి అభివృఎద్ధిలో ఈయన ప్రస్థానం చిరస్మరణీయం. దివంగత రాష్ట్రపతి ఏ.పి.జే.అబ్దుల్ కలాం నుంచి కూడా ఈయన ప్రశంసలు అందుకున్నారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, లండన్ నుంచి సర్టిఫికేట్ ఆఫ్ కమిట్మెంట్ కూడా అందుకున్నారు.

## జూన్ 1 కానిస్టేబుల్ పోస్టులకు పరీక్ష

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఎపిలో కానిస్టేబుల్ పోస్ట్ ల భర్తీ కోసం నిర్వహించే రాత పరీక్ష తేదిలను ప్రభుత్వం ప్రకటించింది. జూన్ 1 తేదీన ఉదయం 10 నుండి 1 వరకు పరీక్ష జరగనుంది. పరీక్ష కేంద్రాలుగా విశాఖపట్నం, కాకినాడ, గుంటూరు, కర్నూలు, తిరుపతిని ఎంపిక చేశారు.. త్వరలోనే వారికి హాల్ టిక్కెట్లను ఆన్ లైన ద్వారా అందుబాటులో ఉంచుతారు. కాగా, 38,910 మంది పరీక్ష రాయనున్నారు.

# తిరుమలలో రెడ్ అలెర్ట్

## పహల్గామ్ దాడి నేపథ్యం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడితో తిరుమలలో భద్రతను కట్టుదిట్టం చేశారు. అలిపిరి తనిఖీ కేంద్రంతో పాటు ఘాట్‌రోడ్డులో పలు చోట్ల భద్రతా సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆర్టీసీ బస్సులతో పాటు ప్రైవేటు వాహనాలను, అందులోని లగేజ్‌లను తనిఖీ చేస్తున్నారు. ఉగ్రముప్పు పొంచి ఉందన్న నిఘా వర్గాల హెచ్చరికలతో సోదాలు ముమ్మరం చేశారు. పహల్గామ్ దాడి నేపథ్యంలో తిరుమలలో భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. ముష్కరులు దాడులకు పాల్పడే అవకాశం ఉందని కేంద్ర ఇంటలిజెన్స్ హెచ్చరిక చేసిన నేపథ్యంలో తిరుమలకు వస్తున్న భక్తులను అందరినీ కూడా భద్రతా సిబ్బంది తనిఖీ చేస్తోంది. అలిపిరి వద్ద నుంచే భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, భక్తులను కూడా సెర్చ్ చేసిన తర్వాతే తిరుమలకు అనుమతిస్తున్నారు. మరోవైపు తిరుమల ఘాట్ రోడ్డు, తిరుమలలో కూడా టీటీడీ విజిలెన్స్ సిబ్బంది పలు చోట్ల సోదాలు చేపడుతున్నారు. భక్తుల వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ.. అందులో ఏదన్నా అనుమానంగా వస్తువులు కనిపిస్తే భక్తులను విచారించిన తర్వాతే వారిని విడిచిపెడుతున్న పరిస్థితి. అటు తిరుమలలో కూడా గట్టి భద్రతను ఏర్పాటు చేశారు. తిరుమల శ్రీవారి ఆలయం వద్ద కూడా భద్రతను పెంచడంతో పాటు అక్కడ ఆక్టోపస్ సిబ్బందితో పహారా కాసేలా ఏర్పాట్లు చేశారు. పహల్గామ్‌లో జరిగిన దాడి నేపథ్యంలో తిరుమల మొత్తం కూడా హైఅలర్ట్ జారీ చేశారు. తిరుమలకు వచ్చే భక్తులను తనిఖీ చేస్తూ ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భద్రతను కట్టుదిట్టం చేశారు.

## ఖనిజ సంపద అన్వేషణ కోసం ఏపీ ప్రభుత్వం టెండర్లు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్లో అత్యంత విలువైన ఖనిజ సంపద కోసం ప్రభుత్వం టెండర్లు పిలుస్తోంది. రాష్ట్రంలోని నాలుగు జిల్లాల్లో ఖనిజాల అన్వేషణ కోసం వివిధ సంస్థల్ని ఆహ్వానిస్తోంది. ఖనిజ సంపదను గుర్తించినవారికే లీజులు మంజూరు కానున్నాయి. అదే జరిగితే ఇక పంట పండినట్టే. ఏపీలోని శ్రీ సత్యసాయి, అనంతపురం, కడప, విజయనగరం జిల్లాల్లో శ్రీ ఖనిజాల్ని వెలికి తీసేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్ని ఆహ్వానిస్తూ ఏపీ ప్రభుత్వం టెండర్లు పిలిచింది. జూన్ 6 వరకూ బిడ్లు స్వీకరించనున్నారు. కేంద్ర గనుల శాఖ ఇప్పటికే అనుమతి మంజూరు చేసింది. మొత్తం ఏడు బ్లాకులకు టెండర్లు పిలిచింది. ఇందులో బంగారం, వజ్రాలతో పాటు మాంగనీస్, సున్నపురాయి నిక్షేపాల అన్వేషణ ఉంది. టెండర్లు దక్కించుకున్న సంస్థలు ముందు నిక్షేపాలను గుర్తించి, ఏ మేరకు ఉన్నాయో అంచనా వేసి ప్రభుత్వానికి నివేదికి సమర్పించాల్సి ఉంటుంది. టెండర్ దక్కించుకున్న సంస్థలు ఖనిజ సంపదను గుర్తించి నివేదిక సమర్పిస్తే లీజులు కూడా మంజూరవుతాయి. విజయనగరం జిల్లాలోని శివన్నదొరవలసలో 420 హెక్టార్లు, పెద్దలింగవలసలో 472 హెక్టార్లలో మాంగనీస్ కోసం తవ్వకాలు జరిపి గుర్తించాల్సి ఉంది.

## రాష్ట్ర వ్యాప్తంగా 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

- 7 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండీ
- ఈ జిల్లాల్లో 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణలో రోజు రోజుకు ఉష్ణోగ్రతల తీవ్రత పెరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో 40 డిగ్రీలు దాటింది. రాష్ట్రంలోని 7 జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం.. రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల, జగిత్యాల, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసింది.. ఈ ఏడు జిల్లాల్లో 45 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.. రెడ్ అలర్ట్ ఇచ్చిన ఏడు జిల్లాలు మినహా మిగిలిన జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ అయ్యింది.

# ఉగ్రవాదులది హేయమైన చర్య

- మధుసూదన్ కుటుంబానికి అండగా ఉంటాం
- అంత్యక్రియల్లో పాల్గొని, కడసారి వీడ్కోలు పలికిన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పహల్గాం ఉగ్రవాద దాడి హేయమైన చర్యగా అభివర్ణించారు డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ .. ఈ ఘటనపై మాట్లాడేందుకు తనకు మాటలు కూడా రావడం లేదన్నారు.. ఈ ఉగ్రవాద కాల్పులలో మరణించిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ మధుసూధన్ రావు అంత్యక్రియలను గురువారం కావలిలో నిర్వహించారు.. ఈ అంత్యక్రియలలో పవన్ స్వయంగా పాల్గొని మృతుడికి కడసారి వీడ్కొలు పలికారు. గురువారం మధ్యాహ్నం కావలి చేరుకున్న పవన్ నేరుగా మధుసూధన్ ఇంటికి చేరుకున్నారు.. అక్కడ ఉన్న మధుసూధన్ భౌతికకాయంపై పూలగుచ్ఛం ఉంచి నివాళలర్పించారు.. ఈ సందర్భంగా మధు కుటుంబ సభ్యులను పరామర్శించారు.. వారికి ధైర్యాన్ని చెప్పారు.. ప్రభుత్వం అన్ని విధాల అదుకుంటుందని భరోసా ఇచ్చారు.. ఈ కాల్పుల ఘటన వివరాలను బాధిత కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా అక్కడి జరిగిన కాల్పుల ఘటనను మధు సూధన్ భార్య వివరించారు.. మోడీ హయాంలో కశ్మీర్ సురక్షితంగా ఉంటుందనే నమ్మకంతోనే తాము విహారయాత్రకు వెళ్లామని, కానీ ఇంతటి దారుణం జరుగుతుందని ఊహించలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మూడు కుటుంబాలకు చెందిన పది మంది పహల్గాం విహారయాత్రకు వెళ్లారు. స్థానికంగా 'మినీ స్విట్జర్లాండ్'గా పిలిచే ప్రాంతానికి గుర్రాలపై వెళ్లి, భోజనం చేశారు. మధుసూదన్, ఆయన భార్య ఇద్దరూ భోజనం ముగించుకుని బయటకు వచ్చిన కొద్దిసేపటికే కాల్పుల శబ్దాలు వినిపించాయి. భయంతో వారు పరుగులు తీస్తుండగా, శాలువాలు అమ్మే కొందరు స్థానికులు వారిని అడ్డుకొని, అవి కేవలం కశ్మీరీ వార్షికోత్సవ వేడుకల శబ్దాలని, భయపడాల్సిన పనిలేదని చెప్పి తప్పుదోవ పట్టించినట్లు ఆమె తెలిపారు. "మేము పరిగెడుతుంటే వాళ్ళు మమ్మల్ని మిస్‌గైడ్ చేస్తూ అది కేవలం వేడుకలని, ఇక్కడే ఉండండి అన్నారు" అని ఆమె పేర్కొన్నారు. అయితే, అక్కడే ఉన్న ఒక హెూటల్ యజమాని మాత్రం ప్రమాదాన్ని పసిగట్టి, తమ పిల్లలను, ఇతరులను వెంటనే పారిపోవాలని హెచ్చరించినట్లు చెప్పారు. హెూటల్ యజమాని హెచ్చరికతో పిల్లలు, కొందరు ముందుగానే పారిపోయారని, కానీ తాము పారిపోయేలోపే ఉగ్రవాదులు కాల్పులు జరుపుతూ దగ్గరకు వచ్చారని మధుసూదన్ భార్య వివరించారు.

ఆ సమయంలో తన భర్త, "మనమిద్దరం ఇక్కడే పడుకుందాం, నువ్వు తల ఎత్తవద్దు" అని చెప్పినట్లు ఆమె గుర్తుచేసుకున్నారు. ఇద్దరూ చేతులు పట్టుకుని నేలపై పడుకుని ఉండగా, ఎవరో నడుచుకుంటూ వచ్చిన శబ్దం వినిపించిందని, వెంటనే ఒక పెద్ద పేలుడు శబ్దం (కాల్పుల శబ్దం) వినిపించిందని తెలిపారు. "ఆ షాట్‌కు ముందు 'హిందూయే? ముస్లిమే?' అని రెండు సార్లు అడిగారు. మేము ఏమీ స్పందించలేదు. వెంటనే షాట్ సౌండ్ వినిపించింది. నేను లేచి చూసేసరికి ఆయన ముఖం మొత్తం రక్తంతో నిండిపోయింది" అని చెబుతూ ఆమె కన్నీటిపర్యంతమయ్యారు. తన దుస్తులు కూడా రక్తంతో తడిసిపోయాయని, ఆ షాట్ తమవైపే జరిగిందని అప్పుడు అర్థమైందని ఆమె వాపోయారు. తన భర్తను కాల్చిన తర్వాత, తాను కూడా బయటకు పరిగెత్తానని, ఎవరైనా రక్షించేవారు కనిపిస్తారేమోనని చూశానని, కానీ ఎవరూ కనిపించలేదని ఆమె తెలిపారు. అక్కడున్న కొందరు తనను ఆర్మీ క్యాంప్ వద్దకు తీసుకెళ్లారని చెప్పారు. ఉగ్రవాదులు అత్యంత క్రూరంగా ప్రవర్తించారని, తమ పక్కనే ఉన్న జైపూర్‌కు చెందిన దంపతులు తమ రెండేళ్ల చిన్నారిని చూపిస్తూ కాళ్లు పట్టుకుని వేడుకున్నా కనికరించకుండా కాల్చి చంపారని ఆమె వివరించారు. "నన్ను కూడా కాల్చేయమని అడిగితే, 'మోదీకి చెప్పుకోండి' (మోదీ కో బోలో) అని అంటున్నారని" ఆమె ఆవేదనతో తెలిపారు.

## 14 మంది మావోయిస్టుల లొంగుబాటు

తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: వరంగల్‌లో 14 మంది మావోయిస్టులు లొంగిపోయారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన వారిని ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి మీడియా ముందుకు తీసుకొచ్చారు. ఒక్కో మావోయిస్టుకు రూ.25వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఐజీ మాట్లాడారు. రెండు నెలలుగా మావోయిస్టుల లొంగుబాట్లను ప్రోత్సహిస్తున్నాం. ఈ ఏడాది 250 మంది సరెండర్ అయ్యారు. నేడు 14 మంది లొంగిపోయారు. వీరిలో ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు ఉన్నారు. తక్షణ సహాయంగా ఒక్కొక్కరికి రూ.25వేలు అందజేశాం.

## స్కూటీలు, బంగారం ఇస్తామని మోసం చేసిన కాంగ్రెస్ : ఎమ్మెల్సీ కవిత



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. గురువారం వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఈ నేపథ్యంలో ఆమె ఓరుగల్లులోని భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కడ ఆమె ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆమె ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆపై మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ..తెలంగాణ ఉనికిని కోల్పోతున్న సమయంలో కేసీఆర్ పిడికిలి బిగించి తెలంగాణ ఉద్యమంతో అందరినీ ఒక్క తాటికి పైకి తెచ్చి తెలంగాణ ను ఉనికి కాపాడాడన్నారు. 2001లో కేసీఆర్ పెట్టిన తెలంగాణ పార్టీ టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తిచేసుకుందని తెలిపారు. వరంగల్ గడ్డ అంటే ఉద్యమాల గడ్డని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిందని.. వరంగల్ లో సభ పడితే విదేశాల్లో ఉన్న వాళ్ళు కూడా వచ్చి మద్దతు తెలిపారని గుర్తు చేసారు.

## బీఆర్ఎస్ సభ విజయవంతం అవుతుంది



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటై 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న సిల్వర్ జూబ్లీ మహాసభపై రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్ నడుస్తోంది. ఈ నేపథ్యంలో ఖైరతాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏప్రిల్ 27న వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ మహాసభ విజయవంతం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. కేసీఆర్ నాయకత్వంలో జరిగే ఈ సభకు ప్రజలు భారీగా హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్‌ను చూసేందుకు, ఆయన ఏమి మాట్లాడతారన్న విషయం పై ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారని చెప్పారు. ఇకపోతే, కంచ గచ్చిబౌలి భూముల వివాదం రాజకీయంగా హాట్ టాపిక్ అయింది. ఈ వ్యవహారంలో సీనియర్ ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ చేసిన రీట్వీట్ పట్ల దానం నాగేందర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఆమె రీట్వీట్ చేసిన విషయాల్లో తప్పేమీ లేదని, ఆమె అక్కడి వాస్తవ పరిస్థితినే ప్రజలతో పంచుకున్నారని అన్నారు. ఇందులో ప్రభుత్వాన్ని ఉద్దేశించి ఆమె ఏమి అనలేదని, ఆమెపై విమర్శలు అనవసరమని ఆయన స్పష్టం చేస్తూ సంఘీభావం తెలిపారు.

## పాడి కౌశిక్‌రెడ్డికి బిగ్ రిలీఫ్

- సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసు
- అరెస్ట్ చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ
- తదుపరి విచారణను 28కి వాయిదా



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. సుబేదారి పోలీస్‌స్టేషన్లో నమోదైన కేసులో ఎమ్మెల్యేను అరెస్ట్ చేయొద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సోమవారం వరకు కౌశిక్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దని న్యాయస్థానం ఆదేశించింది. అయితే ఈ కేసుకు సంబంధించి దర్యాప్తు కొనసాగించవచ్చని, పోలీసులకు సహకరించాలని హైకోర్టు స్పష్టం చేసింది. క్వారీ యజమాని మనోజ్‌ను రూ.50 లక్షలు ఇవ్వాలంటూ బెదిరించాడంటూ పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు అయ్యింది. మనోజ్ భార్య ఉమాదేవి సుబేదారి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఎమ్మెల్యేపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో కేసును కొట్టివేయాలంటూ కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పిటిషన్‌పై ఈరోజు (గురువారం) హైకోర్టులో విచారణ జరిగింది. రాజకీయ కక్ష్యల కారణంగానే కేసు నమోదు చేశారని కౌశిక్ రెడ్డి న్యాయవాది కోర్టులో వాదించారు. 27న ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు ఉన్నాయని తెలిపారు. కమలాపూరం మండలం వంగపల్లిలో క్వారీ నిర్వహిస్తున్న మనోజ్ 2023 అక్టోబర్ 25న 25లక్షల రూపాయలు కౌశిక్ రెడ్డికి మనోజ్ చెల్లించినట్లు వాంగ్మూలం ఉంది కదా అని పీపీని హైకోర్టు ప్రశ్నించింది. అయితే బెదిరించడంతోనే రూ.25 లక్షలను కౌశిక్ రెడ్డికి మనోజ్ చెల్లించాడని పీపీ వెల్లడించారు. ఇప్పుడు రూ.50 లక్షలు ఇవ్వాలని బెదిరించడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పీపీ పేర్కొన్నారు. 2023లో ఎందుకు ఫిర్యాదు చేయలేదని పీపీని ప్రశ్నించిన న్యాయస్థానం ప్రశ్నించింది. అలాగే తదుపరి విచారణ వరకు కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశించింది ధర్మాసనం. తదుపరి విచారణను ఈనెల 28 వరకు హైకోర్టు వాయిదా వేసింది

## అఖిలపక్ష భేటీకి అన్ని పార్టీలను ఆహ్వానించాలి : అసదుద్దీన్ ఒవైసీ

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడి జరిగిన నేపథ్యంలో అఖిలపక్ష భేటీ నిర్వహించాలని కేంద్రం నిర్ణయించిన నేపథ్యంలో ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పందించారు. ఈ భేటీపై బుధవారం రాత్ర కేంద్ర మంత్రి కిరణ్ రిజిజుతో మాట్లాడానని, ఐదు నుంచి 10 ఎంపీలున్న పార్టీలతో భేటీ యోచన ఉన్నట్లు చెప్పారని అన్నారు. తక్కువ ఎంపీలున్న పార్టీలను ఎందుకు ఆహ్వానించరని అడిగా. అందర్నీ పిలిస్తే భేటీకి ఎక్కువ సమయం పడుతుందని చెప్పారు. ఇది కేవలం బీజేపీ లేదా ఇతర పార్టీల అంతర్గత భేటీ కాదు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా అఖిలపక్ష భేటీ అనే గట్టి సందేశం ఇవ్వాలి. అఖిలపక్షాల సూచనలకు ప్రధాని మరో గంట సమయం కేటాయించలేరా? మీ సొంత పార్టీకి పూర్తి మెజార్టీ లేదు. ఇది కేవలం రాజకీయ అంశం కాదు.. జాతీయ సమస్య. నిజమైన అఖిలపక్ష భేటీ నిర్వహించాలని మోదీని కోరుతున్నా. పార్లమెంట్‌లో ఎంపీలున్న అన్ని పార్టీలను భేటీకి ఆహ్వానించాలి అని ఒవైసీ డిమాండ్ చేశారు

## ఉగ్రవాదాన్ని ఉపేక్షించకూడదు

- పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులే అమాయకులపై కాల్పులు జరిపారు
- ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు
- ఉగ్రవాదులు పాకిస్తాన్ ఏజెంట్లే
- వారిపై ప్రధాని కఠిన చర్యలు తీసుకోవాలి
- జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: జమ్ము కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడులకు నిరసనగా జనసేన నాయకులు కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి మమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో నిజాంపేట్ క్రాస్ రోడ్డు వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి క్యాండిల్స్ వెలిగించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు, తెలంగాణ రాష్ట్ర జనసేన పార్టీ ఇంచార్జ్ శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు రాధా రాం రాజలింగం జనసేన పార్టీ ప్రచార కార్యదర్శి సాగర్. వీర మహిళా నాయకురాలు కావ్య , శిరీష ,మాధవరెడ్డి యడమ రాజేష్, నందగిరి సతీష్, సురేష్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గం కొల్లా శంకర్, మహేష్ వెంకటేశ్వరరావు, ప్రసాద్, సుబ్బు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీసీ బిల్లును అమలు చేయాలి



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీసీ బిల్లు అమలు పై ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా అని జాతీయ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చెరుకుల రాజేందర్ ముదిరాజ్ ప్రశ్నించారు. తెలంగాణ బీసీ రిజర్వేషన్ బిల్లు అమలు కోసం న్యాయ నిపుణులతో చర్చించి బీసీ బిల్లు అమలు చేయడంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నందున లోతుగా చర్చించి అమలు కోసం పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందులో రెండు బిల్లులు ఉన్నవి. ఒక బిల్లుకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు శాతం నిర్ణయించే అధికారం రాజ్యంలోని 246 డీ6 ప్రకారం రాష్ట్రానికి ఇచ్చారు. జనాభా లెక్కలు అసెంబ్లీ బిల్లు యున్నందున దీనికి డోకా లేదు. వెంటనే అమలు చేయవచ్చు. ఇంకా విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల విషయంలో రాజ్యాంగ సవరణ అవకాశం పడవచ్చు. ఇలా రెండు బిల్లులుపై భిన్నభిప్రాయాలు ఉన్నందున దీనిపై నిపుణులతో చర్చించాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రానికి పంపి రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులువుకోవాలని చూడడం సరికాదు అన్నారు. బీహార్, తమిళనాడు ప్రభుత్వాలు గతంలో అనుసరించిన విధాన ప్రక్రియను ఇక్కడ కూడా పాటించాలని కోరారు. తమిళనాడులో రిజర్వేషన్లు పెంచినప్పుడు బిల్లులు పాస్ చేయడానికి చట్టాలు చేసినప్పుడు మొదట జీవోలు జారీ చేసి ఉద్యోగాలు భర్తీ చేశారు. తర్వాత కొందరు కోర్టు కు పోయినప్పుడు సుప్రీంకోర్టు రిజర్వేషన్లను కొట్టివేస్తే అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై వత్తిడి తెచ్చి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చి సవరణ చేసింది. తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన బీసీ బిల్లును వెంటనే గవర్నర్ వద్దకు పంపాలని సి.రాజేందర్ డిమాండ్ చేశారు.

# భూమి అంటేనే ఆత్మగౌరవం

- భూమి వివాదాల అంశాల పరిష్కారానికే భూ భారతి చట్టం
- ధరణితో రైతులకు నష్టం జరిగింది
- కాంగ్రెస్ ప్రభుత్వం అందుకోసమే నూతన చట్టం తెచ్చింది
- రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః భూమి అంటేనే అత్మగౌరవమని, భూ వివాదాల పరిష్కారానికే భూభారతి చట్టం తీసుకువచ్చినట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గురువారం హుస్నాబాద్ నియోజకవర్గం అక్కన్నపేట మండల కేంద్రంలో కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం భూ భారతి – 2025 పై రైతు అవగాహన సదస్సు జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ మను చౌదరి,అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి,ఆర్డీవో రామ్మూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ శివయ్య,సిద్దిపేట ఆర్టీఏ మెంబర్ సూర్య వర్మ ,ఇతర అధికారులు,కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి పై రైతు అవగాహన సదస్సు లో భాగంగా రైతులకు భూ సమస్యలు సందేహాల పై అనుమానాలను నివృఎత్తి చేసిన అధికారులు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. రెవెన్యూ శాఖ పక్షాన గతంలో ఉన్న ధరణి ద్వారా ఎలా నష్టం జరిగిందో ఇప్పుడు కొత్తగా భూ భారతి చట్టాని తీసుకొచ్చింది. భూమి అంటేనే ఆత్మగౌరవం అలాంటి భూమి వివాదాల్లో ఉండడం తదితర అంశాల పరిష్కారానికి ఈ చట్టం ఉపయోగపడుతుంది. ధరణి పేరు మీద 30 లక్షల మంది సమస్య ఉందని పిటిషన్ పెట్టుకున్నారు. ఆ సమస్యల పరిష్కారానికి రికార్డులు ఉండేలా భూ భారతి ఉపయోగపడుతుంది. 30 సంవత్సరాల క్రితం అమ్మిన భూమి ధరణి లో మళ్ళీ పాత యజమాని పేరు వచ్చింది..పంచాయితీ లు గొడవలు అయ్యాయి. ప్రభుత్వం మీ అందరికీ అనుకూలంగా ఉండే భూ భారతి తీసుకొచ్చింది. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అవగాహన సదస్సు నిర్వహిస్తుంది. భూమి ట్రాన్జెక్షన్స్ పారదర్శకంగా ఉండేలా చట్టం తెచ్చాం. గ్రామాల్లో భూముల పేరు మీద పంచాయతీ లు ఉండద్దు. సొంత కుటుంబాల్లోనే భూ పంచాయతీ లు అవుతున్నాయి. గతంలో నోటి మాట మీద భూములు మార్పులు ఉండేవి.. తరువాత ప్రమిసారి నోట్లు , రిజిస్ట్రేషన్ లు వచ్చాయి. ప్రభుత్వ భూములు కబ్జా కు గురై అన్యాయక్రంతం అయ్యాయి. ప్రవైట్ వ్యక్తులు ఓనర్ కానటువంటి భూములు తమవి అని చెప్పి అమ్ముకున్నారు. ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే మంచిది కాదు..అలాంటివి ఇంతే జిల్లా కలెక్టర్ ను కలిసి పిర్యాదు చేయండి. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ భూములను కాపాడుకోవాలి. వాటిని అభివృఎద్ధికి వాడుకోవాలి. భవిష్యత్ లో శ్మశాన వాటిక కు కూడా భూములు దొరకవు. మీ భూమి గౌరవెల్లి ,దేవాదుల దేని కింద వస్తుందో స్పష్టంగా వివరాలు ఉంటాయి. త్వరలోనే గౌరవెల్లి కాలువల నిర్మాణం పూర్తవుతుంది. ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందిస్తాం.. కొంత మంది రైతులకు నష్టం జరిగిన వారిని ఆదుకుంటాం. ధరణి ద్వారా చాలా మంది రైతులకు నష్టం జరిగింది. అలాంటి తప్పు జరగద్దనే భూ భారతి వచ్చింది.. దీనిపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. భూ శిస్తు ఉంటే మా భూమి అనేది తెలుస్తుంది అని కొంత మంది రైతులు సదస్సు దృఎష్టికీ తీసుకొచ్చారు. భూమి పై అవగాహన ఉన్నవారి సలహాలు సూచనలు కూడా స్వీకరిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేశారు.

सेन्ट बैंक होम फायनेन्स लिमिटेड
Cent Bank Home Finance Limited
सेन्ट्रल बैंक ऑफ इण्डिया की अनुषंगी
Subsidiary of Central Bank of India
Ph. 022-69519315 - Email id : hr@cbhfl.com
సవరణ
రిఫరెన్స్: టైమ్స్ ఆఫ్ ఇండియా అసెన్ట్‌లో తేదీ 04/04/2025న ప్రచురించబడిన ఖాళీ ప్రకటన.
బెంచ్‌మార్క్ వైకల్యాలున్న PwBD వ్యక్తులకు రిజర్వేషన్లు కల్పించబడిందని ఇది తెలియజేస్తుంది.
మరిన్ని వివరాల కోసం దయచేసి మా వెబ్‌సైట్ www.cbhfl.com. ను సందర్శించండి:
దరఖాస్తు సమర్పణకు చివరి తేదీని 15/05/2025 వరకు పొడిగించారు.

### ఎందుకు కాలయాపన..?

# రిజర్వేషన్ల లెక్క తేల్చాలి

- బీసీ రిజర్వేషన్ 42 శాతంకు పెంచిన తరువాతే ఎన్నికలు జరపాలి
- వెయ్యి మందితో ఆమరణ దీక్షా జరుపుతామని బి.సి సంఘాల హెచ్చరిక
- మద్దతు తెలిపిన బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రభుత్వంపై విమర్శలు

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీసీ రిజర్వేషన్లు 42శాతానికి పెంచిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృఎష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీమతి సీతక్క త్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరువుతామని ప్రకటించారు.బీసీ రిజర్వేషన్లు విషయాన్ని ప్రస్తావించలేదు. వాస్తవంగా దాదావు 12 నెలల క్రితం జరగవలసిన ఎన్నికలు – బీసీ రిజర్వేషన్ గురించి వాయిదా మీద వాయిదా పడుతూ జాప్యం జరుగుతుంది. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ల విషయం పూర్తిగా పరిష్కారం కాలేదు. ఇది పరిష్కారం కాకుండా పెంచకుండా ఎన్నికలకు ఎలా వెళ్తారు. గురువారం బషీర్బాఘ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశానికి తెలంగాణ నిరుద్యోగ జేఏసీ ఛైర్మన్ నీలం వెంకటేష్ అధ్యక్షత వహించగా ఆర్. కృఎష్ణయ్య ఈ సమావేశానికి పాల్గొన్ని ప్రభుత్వాన్ని హెచ్చరికలు జారీచేశారు. ఒక వేళ ప్రభుత్వం రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్ళితే రాష్ట్రంలో యుద్ధమే జరుగుతుంది. పెంచవల్సిన భాధ్యత ప్రభుత్వంపై యుంది. పెంచకపోతే రాష్ట్రంలో 1000మందితో ఆమరణ నిరాహార దీక్షా జరువుతామని హెచ్చరించారు. ఏ మంత్రి ఎమ్మెల్యేల ను తిరగనివ్వమని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 40 శాతం అసెంబ్లీలో చట్టం చేశారు. కానీ ఇది ఇంతవరకు ప్రభుత్వ జిఓ జారీ కాలేదు. అసెంబ్లీ చట్టం చేసిన తర్వాత కేంద్రముకు పంపుతామని ప్రకటనలు వెలువడ్డాయి కానీ ఇంతవరకు దాని అతీ–గతి తెలియడం లేదు. వాస్తవంగా రాజ్యాంగ ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి యుంది. స్థానిక సంస్థల్లో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. 73–74 వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–డీ6 ప్రకారం స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లు పెంచే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి రాజ్యాంగబద్ధమైన అధికారం ఇచ్చిం.ది కావున అసెంబ్లీలో చట్టం చేశారు. కావున జిఓ తీసి వెంటనే ఎన్నికలు జరపవచ్చు. అయితే న్యాయ నివుణులతో చర్చిం చి ఏమైనా న్యాయపరమైన సమస్యలు ఉత్పన్న మవుతున్నాయి అన్నారు. ఈ ధపా సుప్రీంకోర్టుకు ఎవరైనా వెళ్ళినా బీసీల కేసు గెలిచే అవకాశం యుంది. ఎందుకంటే జనాభా లెక్కలు ఉన్నవి. అసెంబ్లీ చట్టం చేశారు. అలాగే సుప్రీంకోర్టు ఈడబ్లూవో కేసులో 50% సీలింగ్ ఎత్తివేసింది. ఇప్పుడు అన్ని కోణాలలో చూస్తే గెలిచే అవకాశం యుంది. చట్టపరమైన, న్యాయపరమైన, రాజ్యాంగపరమైన అవరోధాలు లేవు. కావున సుప్రీం కోర్టులో కేసు గెలుస్తుంది. కావున తమరు జోక్యం చేసుకొని వెంటనే జిఓ తీసి ఎన్నికలు పారుపాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

Muthoot Money
GOLD AUCTION NOTICE
GSTN - 37AABCM5816A1ZU
Registered Office: Muthoot Money Limited, Corporate office, #3-6-2/1/1, 3rd Floor, Grandpa's Royal Mansion, Hyderabad, Telangana 500029
కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో 02.05.2025, 10 AM అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.
2 వ వేలం తేదీ: 09.05.2025, 02:00 PM, వేలం జరుగు చిరునామా: MUTHOOT MONEY LTD, DOOR NO : 21-404-1-1 A, INDIRA NAGAR, ASPARI MAIN ROAD, ADONI, KURNOOL ( DIST ) ,518 301
Spurious and Low quality ornaments: ASPARI(0325):MSL-36,MSL-60
2 వ వేలం తేదీ: 09.05.2025, 02:00 PM, వేలం జరుగు చిరునామా: MUTHOOT MONEY LTD,S.No:402/3, Sri Laxmi Nivasa Complex, Besides MRO Office, Kolimigundla,Nandyal dist, Andhra pradesh-518123
Spurious and Low quality ornaments: CHAGALAMARRI(0353):MHL-212,MHL-278,MHL-279,MHL-280,MHL-281,MHL-282,MHL-286
2 వ వేలం తేదీ: 09.05.2025, 02:00 PM, వేలం జరుగు చిరునామా: MUTHOOT MONEY LTD, SURVEY NO : 476/ B, DOOR NO : 9-60 ,SYNDICATE BANK ROAD,URAVAKONDA ,ANANTHAPUR ( DIST ) 515 812
Spurious and Low quality ornaments: KANEKAL(0399):MSL-55,MSL-270,MSW-259,MSW-329, GARLADINNE(0324): MHL-115,MPL-7,M-PL-13,MSL-65,MSL-93,MSL-119,MSL-210,MSL-244,MSL-308,MSL-422,MSL-425,MSL-471,MSL-567,MSL-571,MSL-573,MSL-620,MSL-631,MSL-642,MSW-26,MSW-126,MSW-144
2 వ వేలం తేదీ: 09.05.2025, 02:00 PM, వేలం జరుగు చిరునామా: MUTHOOT MONEY LTD,DOOR NO: 3-746, GOPURAM VEEDHI, NEAR MORE SUPER MARKET ,PUTTAPARTHI,SATHYASAI DIST.518134, ANDHRA PRADESH
Spurious and Low quality ornaments: DHARMAVARAM(0317):MHL-78,MSL-782, PUTTAPARTHI(0653):MPL-32,MSW-13
Note: Customers can release the gold ornaments before the auction date (02.05.2025).
Note: Bidders are requested to produce Identity Card / Pan Card No./ GST Certificate. (Incase Registered Dealers) Successful bidders should transfer the full auction amount by RTGS
Place : KURNOOL
Date : 25.04.2025
For Muthoot Money Limited,
Mr.Sujit Sasidharan,Flat No. 101, 1'st Floor,
I-17 -I7 145,OLIVE HOMES, Dr.A. S.Raonagar,ECIL Post, Hyd - 62

సంపాదకీయం
editpage@suryaa.com

# ఉగ్రవాదంపై భారత్ యుద్ధ ప్రకటన!

భారత ప్రభుత్వం 1960లో పాకిస్తాన్తో జరిగిన సింధు నదీజలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా అమలులో నుంచి తొలగిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. సరిహద్దుల వద్ద కొనసాగుతున్న ఉగ్రవాద కార్యకలాపాలకు పాకిస్తాన్ మద్దతునిస్తూ వ్యవహరిస్తోందన్న ఆరోపణల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని "కేబినెట్ కమిటీ ఆన్ సెక్యూరిటీ" ఏప్రిల్ 23 న జరిగిన అత్యవసర సమావేశంలో తీసుకోబడింది. పాకిస్తాన్ తన విధానాలను మార్చేవరకు, భారత్ ఈ ఒప్పందాన్ని అమలు చేయబోదని స్పష్టం చేసింది.

భారత–పాకిస్తాన్ మధ్య ఏవైనా ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు, తరచూ ఈ ఒప్పందం ప్రస్తావన వస్తోంది. 1960లో కరాచీలో సంతకమైన ఈ ఒప్పందం అంతర్జాతీయంగా నదీ జలాల పంచకంలో శాంతియుత పరిష్కారానికి ఒక మంచి ఉదాహరణగా నిలిచింది. అయితే, ప్రతిసారి ఉద్రిక్తతలు పెరిగినపుడు ఈ ఒప్పందాన్ని పునరాలోచించాలనే పిలుపులు భారతదేశం లోపల నుంచి వినిపిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా ఉరీ (2016) మరియు పుల్వామా (2019) దాడుల అనంతరం ఈ ఒప్పందంపై తీవ్ర చర్చలు జరిగాయి. అయినప్పటికీ, ఇప్పటి స్థాయిలో ప్రతి చర్య భారత్ తీసుకోలేదు.

ఈ ఒప్పందం ప్రకారం, సింధు నదీ వ్యవస్థలోని నదులను తూర్పు మరియు పశ్చిమ నదులుగా విభజించారు. సట్లజ్, బియాస్, రావిని తూర్పు నదులుగా గుర్తించి వాటిపై భారతదేశం పూర్తి హక్కులను పొందింది. ఇక ఇన్డస్, జీలం, చెనాబ్ వంటి పశ్చిమ నదుల జలాలు పాకిస్తాన్కు కేటాయించబడ్డాయి. అయితే, విద్యుత్ ఉత్పత్తి వంటి కొంతమేర వినియోగానికి భారత్కు పరిమిత హక్కులు ఉన్నప్పటికీ, వాటి ప్రవాహాన్ని ప్రభావితం చేయకూడదన్న నిబంధనలు ఉన్నాయి.

ఈ ఒప్పందంపై నిపుణుల అభిప్రాయాలను గమనిస్తే, భారత్ లేదా పాకిస్తాన్ ఏకపక్షంగా ఈ ఒప్పందాన్ని రద్దు చేయలేరు. 1960 ఒప్పంద నిబంధనల ప్రకారం, మార్పులు చేయాలంటే రెండూ దేశాల పరస్పర అంగీకారం అవసరం. సింధు బేసిన్ ఒప్పందంపై గతంలో పాకిస్తాన్ తరఫున కమిషనర్గా పనిచేసిన జమాత్ అలీ షా ఈ విషయాన్ని స్పష్టం చేశారు. అయితే, కొందరు అంతర్జాతీయ న్యాయ నిపుణులు, రచయితలు %–% ముఖ్యంగా బ్రహ్మ చెల్లాని లాంటి వారు – ఒక విషయం ప్రస్తావిస్తున్నారు. వాళ్ల అభిప్రాయం ప్రకారం, "వియన్నా కన్వెన్షన్ ఆన్ లా ఆఫ్ ట్రిటీస్" సెక్షన్ 62 ప్రకారం, ఒక ఒప్పందాన్ని రద్దు చేయడానికి 'మౌలిక పరిస్థితుల్లో మార్పు' ఉన్నప్పుడు ఒక పక్షం తప్పుకోవచ్చు. పాకిస్తాన్ భారత్పై ఉగ్రవాదం మద్దతుగా వాడుతున్నదని భారత్ భావిస్తే, ఈ పాయింట్ను ఆధారంగా చూపి ఒప్పందం నుంచి తప్పుకోవచ్చు. సింధు నది పరివాహక ప్రాంతం దాదాపు 11.2 లక్షల చ.కి.మీ. విస్తీర్ణాన్ని కలిగి ఉంది. ఇందులో 47 శాతం పాకిస్తాన్లో, 39 శాతం భారత్లో, మిగతా భాగం చైనా, అఫ్గానిస్తాన్లలో ఉంది. ఈ ప్రాంతంలో జీవిస్తున్న జనాభా దాదాపు 30 కోట్లు. అంటే, ఈ ఒప్పందం ప్రభావం నేరుగా కోట్లాది మందిపై పడుతుంది. నీటి ప్రాప్తి వృధిగా ఉంటే, అనేక జీవన రంగాలు ప్రభావితమవుతాయి ం వ్యవసాయం, పారిశ్రామికం, తాగునీరు, జలవిద్యుత్ మొదలైనవి. భారత ఉపఖండ విభజన తర్వాత, నీటి పంపకాల్లో స్పష్టమైన సూత్రాలు లేకపోవడం వల్ల మొదటి గొడవలు తలెత్తాయి. 1948లో భారత్ పంజాబ్ పక్కన ప్రవహించే కాలువలకు నీటి సరఫరా నిలిపి వేయగా, పాకిస్తాన్లో వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయింది. ఆ క్షణం నుంచి ఇరు దేశాలు ఏదో ఒక పరిష్కారాన్ని అన్వేషించాయి. 1951లో నెహ్రూ సూచన మేరకు అమెరికా జలవనరుల నిపుణుడు డేవిడ్ లిలియంథల్ భారతదేశానికి వచ్చారు. ఆయన సూచనల ఆధారంగా, ప్రపంచ బ్యాంక్ మధ్యవర్తిగా వ్యవహరించడంతో, దాదాపు 10 సంవత్సరాల చర్చల తర్వాత – 1960లో – కరాచీలో సింధు జలాల ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఈ ఒప్పందం ప్రకారం, భారత్–పాకిస్తాన్లు "పర్మనెంట్ ఇండస్ కమిషన్" అనే సంయుక్త సంఘాన్ని ఏర్పాటు చేశాయి. ఇందులో రెండు దేశాల నుండి ప్రతినిధులు ఉంటారు. ఈ కమిషన్ యొక్క బాధ్యతలు ం ప్రతి సంవత్సరం కనీసం ఒక్కసారి సమావేశమవడం, కొత్త జల ప్రాజెక్టులపై సమాచారం పంచుకోవడం, అనుమానాలు, అభ్యంతరాలు ఉంటే వాటిపై చర్చించడం మొదలైనవే. ఒకవేళ కమిషన్లో పరిష్కారం రాకపోతే, వివాద పరిష్కారానికి మూడో దశ %–% నిపుణుల సంఘం లేదా అంతర్జాతీయ న్యాయస్థానానికి వెళ్లే అవకాశాన్ని ఒప్పందం కల్పిస్తుంది. అంటే, పాక్షికంగా కాకుండా, శాంతియుతంగా సమస్యను పరిష్కరించే మార్గాలను అందిస్తోంది. భారత్ పశ్చిమ నదులపై చేపట్టిన జలవిద్యుత్ ప్రాజెక్టులపై పాకిస్తాన్ తరచూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. చిన్న ప్రాజెక్టులు అయినప్పటికీ, అవి నీటి ప్రవాహాన్ని ప్రభావితం చేస్తాయని పేర్కొంటూ కేసులు వేసిన సందర్భాలు ఉన్నాయి. భారత వైపు నుంచి మాత్రం, తామేం ఒప్పందాన్ని ఉల్లంఘించలేదని, జలవిద్యుత్ ప్రాజెక్టులు ఒప్పందంలోని పరిధిలోనే ఉన్నాయని స్పష్టం చేస్తూ వస్తోంది. దీని వల్ల, వివాదాలు చర్చల స్థాయిలోనే తరచూ ముగుస్తూ వచ్చాయి. ఇది కేవలం నీటి ఒప్పందం మాత్రమే కాదు – ఇది ఒక రాజకీయ పరిష్కార మార్గం కూడా. నదీజలాలపై సున్నితంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంత ఉందో, అంతకంటే ఎక్కువగా రాజకీయంగా ఈ అంశం ఎంతగా వాడుకుంటున్నారో కూడా గమనించవచ్చు. ఉదాహరణకు, భారతదేశంలోని జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి చెందిన రాజకీయ నాయకులు ఈ ఒప్పందం వల్ల తమకు నష్టం జరుగుతుందనీ, రాష్ట్రానికి వచ్చే నీటిపై పాక్షిక నియంత్రణ మాత్రమే ఉందనీ వాదిస్తున్నారు. 2003లో జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో ఈ ఒప్పందంపై పునరాలోచించాల్సిన అవసరం ఉందని తీర్మానం కూడా చేశారు. పాకిస్తాన్ ఈ ఒప్పందాన్ని ఒక రాజకీయ ఆయుధంగా వాడుకుంటోందని, దేశవిద్రోహ కార్యక్రమాలకు వెనుక నిలుస్తోందని ఆరోపణలు కూడా ఉన్నాయి. 2025 ఏప్రిల్లో ఫహల్గాం వద్ద జరిగిన ఘోర ఉగ్రదాడి తర్వాత, భారత్ కొన్ని ఘాటైన నిర్ణయాలు తీసుకుంది. వాటిలో ముఖ్యమైనది ం పాకిస్తాన్ పౌరులకు వీసా రద్దు, అటారీ సరిహద్దును తాత్కాలికంగా మూసివేయడం, మరియు అత్యంత ప్రాధాన్యతగా ం సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడమే. ఇది కేవలం నీటి సంబంధమైన నిర్ణయం కాదుబీ ఇది పాకిస్తాన్పై దౌత్యపరంగా ఒత్తిడి తెచ్చే ప్రయత్నం. నీటి ప్రవాహాన్ని నియంత్రించడం ద్వారా పాకిస్తాన్ వ్యవసాయం, తాగునీటి సరఫరా వంటి రంగాలపై ప్రభావం చూపించవచ్చునన్న అంచనాలున్నాయి. భారత ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం పాకిస్తాన్పై నేరుగా మరియు బలంగా ప్రభావం చూపే అవకాశముంది. ముఖ్యంగా పాకిస్తాన్ వ్యవసాయ రంగం పూర్తిగా ఈ నదులపై ఆధారపడినదే. సింధు నదీ జలాలు లేకపోతే పాకిస్తాన్లోని పంజాబ్, సింధ్, బలూచిస్తాన్ రాష్ట్రాలలో సాగు నేలలు తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది. పాకిస్తాన్లో ప్రధానంగా వర్షాలపై ఆధారపడని వ్యవసాయ వ్యవస్థ నదీ జలాలపై ఆధారపడిన నేపథ్యంలో, ఒక్క నీటి ప్రవాహం తగ్గితేనే ఆర్థిక వ్యవస్థ ఊగిపోతుంది. ముఖ్యంగా చేనాబ్ మరియు జీలం నదులపై ప్రభావం వస్తే %–% పాక్ ప్రధాన ఫుడ్ ప్రొడక్షన్ బేస్గానే ఉన్న పంజాబ్ రాష్ట్రం దెబ్బతింటుందిభారతదేశం తీసుకున్న చర్య అంత ఈజీగా అమలు చేయదగినది కాదు. ఒప్పందాన్ని రద్దు చేయడం ద్వారా అంతర్జాతీయ ఒత్తిడులు ఎదురయ్యే అవకాశం ఉంది. ప్రపంచ బ్యాంక్, ఐక్యరాజ్యసమితి వంటి సంస్థలు ం నీటి ఒప్పందాలు ఉల్లంఘించకుండా అమలు చేయాలని ఖచ్చితంగా పునరుద్ఘాటించవచ్చు. అంతేకాదు, పాకిస్తాన్ తమకు అన్యాయంగా నీటి సరఫరా ఆపారని ప్రపంచ సమాజం ముందుకు తీసుకువెళ్లే అవకాశమూ ఉంది. ఇక భారత్లోనూ కొన్ని రాష్ట్రాలు %–% ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ ఈ నదులపై ఆధారపడి ఉన్నాయి. సరైన ప్రణాళిక లేకుండా నీటి ప్రవాహాన్ని మళ్లిస్తే, భారత అంతర్గతంగా కూడా జల వివాదాలు తలెత్తే అవకాశం ఉంది. పాకిస్తాన్ పట్ల భారత్ వ్యూహాత్మకంగా ఉంటూనే సామరస్యతను ప్రదర్శిస్తూ ఉంది. కానీ ఎప్పుడైతే పాకిస్తాన్ హద్దులు దాటి ప్రవర్తిస్తుందో అప్పుడు అంతే తీవ్రంగా భారత్ వ్యవహరించగలదని గతంలో నిరూపించింది. ఇప్పుడు కాశ్మీర్ లో ఉగ్రవాద హింస ఘటనలో భారత్ పాకిస్తాన్ తో అంతే గట్టిగా ఉండబోతుందన్న విషయం స్పష్టం అయ్యింది. దీనితో భారత్ ,పాకిస్తాన్ ల మధ్య ఎప్పటి నుండో రగులుతున్న చిచ్చు ఏ జ్వాలగా మారబోతుందో, ప్రత్యర్థి పాకిస్తాన్ కవ్వింపు చర్యలకు భారత్ భవిష్యత్తులో కూడా ఎలా ధీటుగా బదులు చెప్తుందో వేచి చూడాల్సిందే!

# ప్లే ఆఫ్ పోరులో ఎస్ఆర్హెచ్, సిఎస్కె



■ రెండు జట్ల కు కీలకంగా మారిన మ్యాచ్ ■ ఈ సీజన్లో వివిధ సవాళ్లను ఎదుర్కొన్న ఇరు జట్లు
■ ఫ్రెండ్లీ పిచ్గా ప్రసిద్ధి చెందిన చిదంబరమ్ స్టేడియంలో హోరా హోరీ షురూ
■ గెలుపు తమదేనన్న ఆత్మవిశ్వాసంలో ఇరు జట్ల టీం సభ్యులు
■ గత వైఫల్యాలను సమీక్షించుకుంటూ దిగుతామంటున్న కెప్టెన్లు

తేజస్వి
హైదరాబాద్

2025 ఐపీఎల్ సీజన్లో 43వ మ్యాచ్ ఏప్రిల్ 25, 2025న సన్రైజర్స్ హైదరాబాద్ (ఎస్ ఆర్ హెచ్ ) మరియు చెన్నై సూపర్ కింగ్స్ (సి ఎస్ కె ) మధ్య జరుగబోతుంది. ఈ మ్యాచ్ రెండు జట్ల కోసం కీలకమైనది, ఎందుకంటే ప్లేఆఫ్ రేసులో నిలబడటానికి ఈ మ్యాచ్లో విజయం సాధించడం చాలా అవసరం. ప్రస్తుతం ఎస్ ఆర్ హెచ్ మరియు సి ఎస్ కె రెండు జట్లు ఈ సీజన్లో వివిధ సవాళ్లను ఎదుర్కొన్నాయి, మరియు ఈ మ్యాచ్లో విజయం సాధించడం వారి ప్లేఆఫ్ అవకాశాలను పటిష్టపరచుతుంది. ఈ మ్యాచ్ చిదంబరమ్ స్టేడియంలో చెన్నైలో జరగనుంది, ఇది స్పిన్–ఫ్రెండ్లీ పిచ్గా ప్రసిద్ధి చెందింది, ఇది రెండు జట్ల వ్యూహాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపవచ్చు.

ఈ మ్యాచ్లో విజయం రెండు జట్ల ప్లేఆఫ్ అవకాశాలను ప్రభావితం చేయవచ్చు. ఈ సీజన్లో ఎస్ ఆర్ హెచ్ మరియు సి ఎస్ కె రెండు జట్లూ తమ స్థితిని మెరుగుపర్చుకోవడానికి అంకితమై ఉన్నాయి. ఎస్ ఆర్ హెచ్ ప్రదర్శనలో అస్థిరత ఉండగా, సి ఎస్ కె కూడా ఫాం లో ఉన్న సూచనలు కనబడటం లేదు. ఈ మ్యాచ్లో విజయం ఆ జట్టుకు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది మరియు ప్లేఆఫ్ రేసులో మరింత దగ్గరగా తెస్తుంది. దీనితో, ఈ మ్యాచ్ ప్రతి జట్టు కోసం విజయవంతమైన ర్యాంకింగ్ని సాధించడానికి ఒక పెద్ద మౌలికమైన అవకాశం.

2025 ఐపీఎల్ సీజన్లో సన్రైజర్స్ హైదరాబాద్ గొప్పగా ఆడలేదు. హోం గ్రౌండ్ ఉప్పల్ స్టేడియం లో 286 రన్స్ తో భారి స్కోర్ చేసిన ఈ జట్టు మీద అంచనాలు పెరిగిపోయాయి. కానీ తర్వాత ప్రతి మ్యాచ్ లోను నిరుత్సాహపరిచారు. హోం గ్రౌండ్ లో ఇంకో మ్యాచ్ గెలిచినా ,మిగిలిన అన్ని మ్యాచుల్లో ఓడిపోతూ క్రమక్రమంగా ఐపిఎల్ పాయింట్స్ పట్టికలో కూడా కింది స్థానానికి జారిపోయారు.

సీజన్లో అత్యధిక స్కోరు చేసిన సంఘటన ఒకటి మైలురాయిగా నిలిచింది. అభిషేక్ శర్మ 141 పరుగులతో సాధించిన అద్భుతమైన ఛేజింగ్ గేమ్. మరొకటి రాజస్థాన్ రాయల్స్తో జరిగిన మ్యాచ్లో 286/6 స్కోరు చేయడం, ఇది ఐపీఎల్ చరిత్రలో రెండవ అత్యధిక స్కోరు. ఒకటి వారు కోల్కతా నైట్ రైడర్స్తో మ్యాచ్లో 163 పరుగుల వద్ద ఆలౌట్ అయ్యారు, ఇది వారిలో బ్యాటింగ్ లైనప్లో అస్థిరతను సూచించింది. కొన్ని రికార్డులు కూడా వైఫల్యాలు కూడా అంతకుమించి ఈ సీజన్ లో ఉన్నాయి. ప్యాట్ కమ్మిన్స్, జయదేవ్ ఉనద్కట్ వంటి బౌలర్లతో మంచి ప్రదర్శన ఇవ్వగల ఎస్ ఆర్ హెచ్ , ఎందుకో సరైన గ్రౌండ్ వర్క్ లేకుండా ఆడుతున్న భావనను కలిగిస్తుంది. ఇక ఇప్పుడు అంతే ప్రమాదకరమైన స్థితిలో ఉన్న చెన్నై సూపర్ కింగ్స్ తో ఎస్ ఆర్ హెచ్ ఆడబోతుంది.

చెన్నై సూపర్ కింగ్స్ (సి ఎస్ కె ) కూడా ఈ సీజన్లో పూర్తి స్థాయిలో ఆడలేకపోయింది. మల్టీ టైటిల్–విన్నింగ్ జట్టు అయిన సి ఎస్ కె ఈ 2025 సీజన్లో అనేక సవాళ్లను ఎదుర్కొంది. కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని తిరిగి జట్టుకు నాయకత్వం వహించినప్పటికీ, సి ఎస్ కె ఆట తీరులో కొంత ఇబ్బంది పడింది. రుతురాజ్ గైక్వాడ్ గాయపడటంతో జట్టు బ్యాటింగ్ కోణంలో నష్టపోయింది, బౌలింగ్ విభాగం కూడా వివిధ సమయంలో అసమర్థంగా కనిపించింది.

ఈ సీజన్లో సి ఎస్ కె కి కొన్ని ముఖ్యమైన ఇబ్బందులు ఎదురయ్యాయి, వాటిలో ఒకటి బ్యాటింగ్ లో జోరు లేకపోవడం , బౌలింగ్ విభాగంలో అనిశ్చితి. కానీ, యువ ఆటగాడు ఆయుష్ మహత్రే, 17 ఏళ్ల వయస్సులో, సి ఎస్ కె కోసం అద్భుతమైన ప్రదర్శన కనబరిచాడు. అతను 15 బంతుల్లో 32 పరుగులతో సి ఎస్ కె యొక్క బ్యాటింగ్ లైనప్లో కొత్త ఆశలను కలిగించాడు.

ఎస్ ఆర్ హెచ్ మరియు సి ఎస్ కె మధ్య గత ఐపీఎల్ సీజన్లలో ఎన్నో ఆసక్తికరమైన పోటీలు జరిగాయి. 2024 సీజన్లో, రెండు జట్లు ఒకదాని వలన ఒకటి విజయం సాధించాయి, కానీ ఇప్పుడు ఆ జోష్ కనబడటం లేదు . గత సీజన్లలో, సి ఎస్ కె తరపున ధోని, రవీంద్ర జడేజా, మరియు రుతురాజ్ గైక్వాడ్ వంటి ఆటగాళ్లు ముఖ్యమైన పాత్రలు పోషించారు. ఎస్ ఆర్ హెచ్ తరపున అభిషేక్ శర్మ, మిచెల్ స్టార్క్, మరియు ట్రావిస్ హెడ్ వంటి ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శనలు కనబరిచారు.

ఎస్ ఆర్ హెచ్ జట్టులో, అభిషేక్ శర్మ మరియు ట్రావిస్ హెడ్ అత్యంత ప్రభావవంతమైన బ్యాట్స్మెన్గా నిలిచారు, వారు పవర్ప్లేలో మంచి ప్రారంభాలను అందించారు. వారు సి ఎస్ కె బౌలర్లకు మంచి వ్యూహాలతో నిలబడవచ్చు. ఇక, ఎస్ ఆర్ హెచ్ బౌలింగ్ విభాగం కూడా శక్తివంతం, ప్యాట్ కమ్మిన్స్ మరియు జయదేవ్ ఉనద్కట్ తమ అనుభవంతో సి ఎస్ కె బ్యాట్స్మెన్ఉ ఎదుర్కునే అవకాశం ఉంది.

సి ఎస్ కె తరపున, మహేంద్ర సింగ్ ధోని ,అలాగే, రవీంద్ర జడేజా వంటి స్పిన్నర్లు, బంతిని అద్భుతంగా తిరగేస్తున్నారు. యువ ఆటగాడు ఆయుష్ మహత్రే కూడా సి ఎస్ కె బ్యాటింగ్ విభాగంలో కొత్త నమ్మకాన్ని తీసుకొచ్చారు.

చిదంబరమ్ స్టేడియం పిచ్ సాధారణంగా స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది. ఈ సీజన్లో ఈ పిచ్ చిన్న మార్పులు, మరియు అంచనాలు ప్రకారం, బౌలర్ల కోసం స్పిన్నింగ్ పరిస్థితులు ఉత్పత్తి చేయవచ్చు. వాతావరణం వేడి మరియు తేమతో ఉండటంతో, ఆటగాళ్లపై ప్రభావం చూపే అవకాశాలు ఉంటాయి.

డేంజర్ జోన్ లో ఉన్న హైదరాబాద్ జట్టుకి,అలాగే చెన్నై జట్టుకి ఈ విజయం అత్యవసరం. ఈ ఆటతో ప్లే ఆఫ్ పోరులో ఈ రెండు జట్లలో ఏది ఉంటుందో కూడా తేలిపోతుంది.

# సూడాన్ సంక్షోభం: ప్రపంచ బాధ్యతకు పిలుపు



■ ప్రపంచంలోనే అతిపెద్ద మానవతా మారణహోమం ■ 1.3 కోట్ల మందిని నిరాశ్రయులను చేసిన అంతర్యుద్ధం ■ ఇప్పటటికే కరువు కోరల్లో చిక్కుకున్న లక్షలాది మంది జనం
■ అంతర్జాతీయ నిర్లక్ష్యం ... నిర్ణయాత్మక దౌత్య చర్యల లోపం
■ దేశంలో మూడింట రెండొంతుల మంది మానవతా సహాయం కోసం ఎదురుచూపులు

డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496

సూడాన్ సంక్షోభం, 2023 ఏప్రిల్లో ప్రారంభమై మూడవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన ఈ విపత్తు, ప్రపంచంలోనే అతిపెద్ద మానవతా మారణహోమంగా నిలిచింది, అయినప్పటికీ అంతర్జాతీయ దృష్టిలో మసకబారుతోంది. సూడాన్ సాయుధ దళాలు (ఎస్.ఏ.ఎఫ్) మరియు ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్ (ఆర్.ఎస్.ఎఫ్.) మధ్య జరుగుతున్న దారుణమైన అంతర్యుద్ధం 1.3 కోట్ల మందిని నిరాశ్రయులను చేసింది. లక్షలాది మందిని కరవులోకి నెట్టివేసింది. మరియు దేశ మౌలిక సదుపాయాలను ధ్వంసం చేసింది. ఈ సంపాదకీయం సూడాన్ దుర్గతిని కేవలం స్థానిక సమస్యగా కాక, అంతర్జాతీయ నిర్లక్ష్యం, ఆయుధ సరఫరా సంకీర్ణత, మరియు నిర్ణయాత్మక దౌత్య చర్యల లోపం వల్ల ఏర్పడిన ప్రపంచ వైఫల్యంగా భావించవచ్చు. ఇప్పుడు ప్రపంచం తన పాత్రను గుర్తించి, ఈ విపత్తును అరికట్టడానికి తక్షణం చర్యలు తీసుకోవాలి.

సూడాన్లో ప్రజలు బాధల స్థాయి అత్యంత ధారుణమైనది. 3 కోట్ల మంది పైగా జనాభా, దేశంలో దాదాపు మూడింట రెండొంతుల మంది మానవతా సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. ఈ సంఘర్షణ 93 లక్షల మందిని దేశంలోనే నిరాశ్రయులను చేసింది. అలాగే 25 లక్షల పంపివేసింది. ఇది ఇప్పటికే బలహీనమైన ప్రాంతీయ స్థిరత్వాన్ని కుదిపేస్తోంది. ఆగస్టు 2024లో ఉత్తర దార్ఫర్లోని జమ్జమ్ శిబిరంలో కరవు ప్రకటించబడింది, 6.37 లక్షల మంది ప్రమాదంలో ఉన్నారు. అలాగే 2.46 కోట్ల మంది తీవ్ర ఆహార కొరతను ఎదుర్కొంటున్నారు. ఆరోగ్య వ్యవస్థ నాశనమైంది, యుద్ధ ప్రాంతాల్లో 80 శాతం ఆసుపత్రులు పనిచేయడం లేదు, లక్షలాది మంది కలరా మరియు తట్టు వ్యాధుల బారిన పడుతున్నారు. స్త్రీలు మరియు పిల్లలు అత్యంత బాధితులు, లింగ ఆధారిత హింస విస్తరిస్తోంది, అలాగే 1.9 కోట్ల పిల్లలు విద్యకు దూరమయ్యారు, ఇది ప్రపంచంలోనే అతిపెద్ద బాలల నిరాశ్రయ సంక్షోభంగా నిలిచింది. ఈ సంఖ్యలు కేవలం గణాంకాలు కాదుబీ అవి అంతర్జాతీయ నిష్క్రియతకు నిందాపూర్వక సాక్ష్యంగా నిలుస్తోంది. సంక్షోభం యొక్క మూలాలు సూడాన్ యొక్క అస్థిర చరిత్రలో అలాగే 2019లో నియంత ఒమర్ అల్–బషీర్ తొలగింపు తర్వాత ప్రజాస్వామ్య పరివర్తనను సాధించడంలో విఫలమవడంలో ఉన్నాయి. (ఎస్.ఏ.ఎఫ్.) మరియు (ఆరూ.ఎస్.ఎఫ్), ఒకప్పుడు సైనిక తిరుగుబాటులో సహచరులు, అధికారం మరియు వనరుల కోసం, ముఖ్యంగా బంగారు గనుల కోసం పోటీలో శత్రువులుగా మారారు. ఖార్టౌమ్లో మొదలైన వారి సంఘర్షణ డార్ఫర్ మరియు ఇతర ప్రాంతాలకు వ్యాపించింది, విదేశీ శక్తులు దీనిని మరింత తీవ్రతరం చేశాయి. (యూ.ఏ.ఈ.) రష్యా, చైనా వంటి దేశాలు డార్ఫర్ ఆయుధ నిషేధాన్ని ఉల్లంఘిస్తూ ఆయుధాలను సరఫరా చేస్తున్నాయి. అందుకే యుద్ధాన్ని పొడిగిస్తున్నాయి. (ఎస్.ఏ.ఎఫ్)మరియు (ఆర్.ఎస్.ఎఫ్) రెండూ సూడాన్ యొక్క గమ్ అరబిక్ వాణిజ్యాన్ని దోపిడీ చేస్తూ యుద్ధానికి నిధులు సమకూర్చుకుంటున్నాయి. ఒక కీలక ఎగుమతిని యుద్ధ యంత్రంగా మార్చాయి.

మరియు గాజా సంక్షోభాలు వార్తలను ఆకర్షిస్తుండగా, సూడాన్ యుద్ధం నీడలోనే ఉంది. ఐక్యరాష్ట్రాల %వి%4.2 బిలియన్ మానవతా నిధి కోసం కేవలం 60 శాతం మాత్రమే సమకూరింది, మరియు 2025లో (యూ.ఎస్.ఏ.ఐ.డీ.) నిధుల ఆకస్మిక ఆపివేత ఖార్టౌమ్లో 80 శాతం అత్యవసర ఆహార కిచెన్లను మూసివేసింది. జెడ్డా చర్చలు మరియు ఆఫ్రికన్ యూనియన్ ప్రయత్నాలు విఫలమయ్యాయి, (ఎస్.ఏ.ఎఫ్), (ఆర్. ఎస్. ఎఫ్.)శాంతి కోసం నిబద్ధత చూపలేదు. 2023లో రమ్తానే లమామ్రాను ఐక్యరాష్ట్రాల ప్రత్యేక రాయబారిగా నియమించడం ఆశాజనకంగా అనిపించినప్పటికీ, అంతర్జాతీయ ఒత్తిడి లేకపోవడంతో మధ్యవర్తిత్వం నిస్సారంగా మిగిలిపోయింది. సూడాన్ సంక్షోభం అంతర్గత విషయమని, బాహ్య పరిష్కారానికి చాలా సంక్లిష్టమని విమర్శకులు వాదించవచ్చు. అయితే, విదేశీ ఆయుధాలు, శరణార్థుల ప్రవాహం, అలాగే ప్రాంతీయ అస్థిరత ఈ వాదనను ఖండిస్తాయి. సూడాన్ యొక్క వ్యూహాత్మక స్థానం, సహెల్, హార్న్ ఆఫ్ ఆఫ్రికా, మరియు ఎర్ర సముద్రాన్ని కలుపుతూ, దాని పతనం విస్తృత అరాచకాన్ని రేకెత్తిస్తుంది. దీనిని అరికట్టడానికి, ఆయుధ నిషేధాన్ని కఠినంగా అమలు చేయాలి, మానవతా నిధులను పూర్తిగా సమకూర్చాలి, మరియు ఐక్యరాష్ట్రాలు–ఆఫ్రికన్ యూనియన్ ద్వారా దౌత్య ఒత్తిడిని పెంచాలి. స్థానిక సూడానీ గొంతుకలను బలోపేతం చేయాలి, అత్యవసర ఆహార కిచెన్లను మూసివేయడాన్ని కాకుండా సమర్థించాలి. సూడాన్ సంక్షోభం ప్రపంచ మనస్సాక్షికి పరీక్ష. ప్రపంచ నిశ్శబ్దం దారుణాలను వృద్ధి చేసింది, కానీ ఇప్పటికీ చర్య తీసుకోవడానికి సమయం ఉంది. కలిసి బాధ్యత తీసుకోవడం ద్వారా, సూడాన్ తన భవిష్యత్తును తిరిగి పొందవచ్చు. విఫలమైతే, లక్షలాది మంది బాధలతో పాటు మన సామూహిక మానవత్వం యొక్క ఖాళీని బహిర్గతం చేస్తుంది.

# దేశాభివృద్ధిలో ప్రధాన భాగస్వాములు సివిల్ సర్వెంట్స్ !

ప్రభుత్వ పాలన సజావుగా జరగడానికి, అర్హులందరికీ పథకాలు చేరడానికి, అవినీతిరహిత పాలనకు, కొత్త పథకాలను రచించి అమలు చేయడానికి, అన్ని ప్రభుత్వ విభాగాలను సమన్వయపరుస్తూ అభివృద్ధిని పరుగులు పెట్టించడానికి, అందరికీ సమన్యాయం చేయడానికి, శాంతిభద్రతల పరిరక్షణ, అంకిత భావంతో నిస్వార్ధ సేవకు నిలువెత్తు నిదర్శనంగా జాతీయ సినిల్ సర్వీసెస్కు సంబంధించిన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లాంటి పలు రకాలైన ఉన్నతాధికారులు నిలుస్తున్నారు. సివిల్ సర్వెంట్లు జాతికి ఉక్కు చట్రాలుగా నిలుస్తున్నారని సర్దార్ పటేల్ అనడం సముచితంగా ఉన్నది. ప్రభుత్వ యంత్రాంగంలో ప్రత్యేక స్థానం ఏర్పరచుకున్న సివిల్ సర్వెంట్ల గూర్చి అవగాహన కల్పించడానికి, వారి అమూల్య నిస్వార్థ సేవలను కొనియాడడానికి ప్రతి ఏట 21 ఏప్రిల్ రోజున దేశవ్యాప్తంగా "జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం" జరుపుకోవడం ఆనవాయితీగా మారింది.

**జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం చరిత్ర:**

21 ఏప్రిల్ 1947న నాటి స్వతంత్ర భారత తొలి గృహాల మంత్రి సర్దార్ పటేల్ తొలి బ్యాచ్ ఐఏఎస్ ప్రొబేషనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ "భారత దేశానికే ఉక్కు చట్రాలు (స్టీల్ ఫ్రేమ్స్)గా సివిల్ సర్వెంట్స్" నిలుస్తారని పేర్కొనడం జరిగింది. జాతీయ సమైక్యతను కాపాడుతూ సమగ్రాభివృద్ధి దిశగా ముందుకు సాగడానికి సివిల్ సర్వెంట్స్ చేసేతున్న సేవలు అనన్య సామాన్యని కొనియాడడం నేటికీ జరుగుతూనే ఉన్నది. సివిల్ సర్వెంట్స్ అనాదిగా చూపుతున్న అంకితభావం, అమూల్య సేవలు, అవసర సంస్కరణలు, సుపరిపాలన, విలక్షణ పని తీరు లాంటి అంశాలను గుర్తు చేసుకోవడానికి 2006 నుంచి ప్రతి ఏట 21 ఏప్రిల్ రోజున జాతీయ సివిల్ సర్వీసెస్ దినోత్సవం నిర్వహిణచుకుంటున్నాం.

**భారత సివిల్ సర్వీసెస్ పితామహుడు:**

బ్రిటీష్ ఇండియా గవర్నర్ జనరల్ (1786 – 93) "చార్లెస్ కార్న్వాలిస్" తొలిసారి భారత సివిల్ సర్వీస్ విభాగాన్ని ప్రారంభించడం, దాని క్రమశిక్షణాయుత నిర్మాణంతో పాటు భారతీయ యువతకు కూడా సివిల్ సర్వీసుల్లో చేరడానికి అవకాశం కల్పించడం కారణంగా చార్లెస్ కార్న్వాలిస్ను భారత సివిల్ సర్వీసెస్ పితామహుడిగా అభివర్ణించారు. కార్న్వాలిస్ చొరవతో ప్రతిభ ఆధారిత పదోన్నతుల కల్పన, అవినీతికి తావులేకుండా సివిల్ సర్వెంట్స్కు ఉన్నత వేతనాలు అందించడం, నైతిక విలువల ప్రమాణాలు అమలు చేయడం లాంటి ప్రగతిశీల విధానాలను అమలులోకి తేవడం కూడా జరిగిందని గమనించాలి. నేటి సివిల్ సర్వీసెస్ విభాగానికి నాటి సంస్కరణలే పునాది మారడం హర్షణీయం.

**యుపిఎస్సి పరీక్షలతో సివిల్ సర్వెంట్స్ ఎంపిక:** ఇండియన్ సివిల్ సర్వీసెస్ ఆక్ట్ 1861 ప్రకారం పోటీ పరీక్షలను నిర్వహించి సివిల్ సర్వెంట్స్ను ఎంపిక చేస్తారు. నేడు ప్రతి ఏట యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ లేదా యూపిఎస్సి నేతృత్వంలో మూడు దశల్లో సివిల్ సర్వెంట్స్ ఎంపిక పరీక్షను పకడ్బందీగా నిర్వహిస్తున్నారు. తొలుత ప్రిలిమినరీ రాత పరీక్ష, తర్వాత మెయిన్స్ రాత పరీక్ష, అంతిమంగా వ్యక్తిగత ఇంటర్వ్యూలను పారదర్శకంగా నిర్వహించి అభ్యర్థులను సివిల్ సర్వెంట్స్గా ఎంపికచేస్తారు. సివిల్ సర్వీస్ విభాగాన్ని క్రీ. పూ. 200 కాలంలోనే చైనాలో అమలు పరిచారని గమనించాలి. జిల్లా కలెక్టర్లు, పోలీసు కమీషనర్లు లేదా ఎస్పీలు లాంటి సివిల్ సర్వెంట్స్ నిత్యం క్షేత్రస్థాయిలో తమ అపారమైన విధులను అవిశ్రాంతంగా నిర్వహిస్తున్నారు. ఆదర్శ ఉన్నతాధికారులుగా ఎనలేని సేవలు చేసేతున్న సివిల్ సర్వెంట్లలలో కొందరు స్వార్థం గుప్పిట్లో చిక్కి అవినీతి అక్రమాలు చేయడం, అధికారాలను దుర్వినియోగం చేయడం,




రాజకీయ నాయకులకు గులాంగిరీ చేయడం లాంటి లంచాలు, అపకీర్తి మరకలతో సివిల్ సర్వెంట్ల వర్గానికే అపకీర్తి తేవడం విచారకరం. ఇప్పటికైనా సివిల్ సర్వెంట్లు తమ తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ పేదల పక్షపాతులుగా, నైతిక విలువల పరిరక్షకులుగా నిలవాలని కోరుకుందాం, నికార్సయిన సివిల్ సర్వెంట్లకు శుభాకాంక్షలు తెలియజేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి , 9949700037

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

పాకిస్తాన్‌పై నిఘా

## "స్పై శాటిలైట్" ప్రయోగాన్ని వేగవంతం చేసిన భారత్

జమ్మూ కాశ్మీర్‌లో పహల్గామ్ ఉగ్ర దాడి యావత్ దేశాన్ని ఆగ్రహానికి గురిచేస్తోంది. అమాయకులైన టూరిస్టులను లక్ష్యంగా చేసుకుని లష్కరే తోయిబా అనుబంధ టీఆర్ఎఫ్ ఉగ్ర సంస్థ దాడికి తెగబడింది.
ఈ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో భారత్ ఇప్పటికే పాకిస్తాన్‌పై దౌత్య చర్యలకు దిగింది. "సింధు జలాల ఒప్పందం" రద్దు చేసింది, పాకిస్థానీలకు వీసాలను నిలిపేసింది, దౌత్య సంబంధాలను తగ్గించింది.
మరోవైపు, పాకిస్తాన్ కూడా భారత్‌పై ప్రతీకార చర్యలకు దిగింది. వాణిజ్యాన్ని రద్దు చేసింది, భారత విమానాలకు గగనతల అనుమతిని నిరాకరించింది. మరోవైపు, సరిహద్దుల్లో పాక్ సైన్యం హడావుడి పెరిగింది.
ఇదిలా ఉంటే, భారత అంతరిక్ష సంస్థ "ఇస్రో" స్పై శాటిలైట్ ప్రయోగాన్ని మరింత వేగవంతం చేసింది. భారత్, పాకిస్తాన్ సరిహద్దుల్లో నిఘా వేయడానికి సాయపడే ఈ ఉపగ్రహ ప్రయోగాన్ని స్పీడ్ అప్ చేసినట్లు తెలుస్తోంది. రాబోయే కొన్ని వారాల్లో ప్రత్యేక రాడార్ ఇమేజింగ్ శాటిలైట్‌ని ప్రయోగించడానికి సిద్ధంగా ఉంది. ఈ శాటిలైట్ ద్వారా రాత్రి, పగలు రెండు సమయాల్లో ఇమేజింగ్ చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉంది. మేఘాలు అడ్డుగా ఉన్నప్పటికీ స్పష్టమైన ఫోటోలను తీసే సత్తా దీనికి ఉంది.
ఇస్రో అత్యాధునిక EOS-09 ఉపగ్రహాన్ని మోసుకెళ్ళే PSLV-C61 మిషన్‌ను ప్రయోగిస్తుందని కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ చెప్పారు. "సి-బ్యాండ్ సింథటిక్ ఎపర్చర్ రాడార్‌తో అమర్చబడిన EOS-09, పగలు లేదా రాత్రి అన్ని వాతావరణ పరిస్థితులలో భూమి ఉపరితలం యొక్క అధిక-రిజల్యూషన్ చిత్రాలను సంగ్రహించగలదు" ఆయన చెప్పారు. భారతదేశానికి అంతరిక్షంలో 50కి పైగా శాటిలైట్స్ ఉన్నాయి. ఇప్పుడు రాడార్ ఇమేజింగ్ శాటిలైట్ వీటికి తోడవ్వనుంది.
ఇప్పటికే భారత అధునాతన కార్టోసాట్-3 శాటిలైట్ లోయర్ ఎర్త్ ఆర్బిట్‌లో తిరుగుతూ, అరమీటర్ కన్నా తక్కువ రిజల్యూషన్‌తో చిత్రాలను తీయగలదు. కానీ ఈ ఉపగ్రహం రాత్రి వేళల్లో పనిచేయలేదు. దీంతో శత్రువులు తమ ఆయుధాలు రాత్రి వేళల్లో తరలించగలరు. కానీ హై-ఎండ్ EOS-9 నుంచి శత్రువులు రాత్రి వేళల్లో కూడా తప్పించుకోలేరు.




# 'ఉగ్రవాదులను మట్టిలో కలిపేస్తాం

- ఉగ్రవాదులకు కలలో కూడా ఊహించని శిక్ష ఖాయం
- పహల్గాం ఘటనపై మోదీ స్ట్రాంగ్ వార్నింగ్
- పహల్గాం దాడిపై ప్రధాని మోదీ తీవ్ర ఆగ్రహం
- ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారు!
- తొలిసారి ఓ బహిరంగ వేదికపై స్పందించిన ప్రధాని
- దాడికి పాల్పడిన వారు భారీ మూల్యం చెల్లించుకుంటారని హెచ్చరిక

పట్నా: ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్ లోని మధుబనిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధాని (PM Modi) పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాం (Pahalgam terror attack)లో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.
తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళు లర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. "ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం" అని మోదీ అన్నారు.
"పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారు" అని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. సభలో ఆయన హిందీలో మాట్లాడుతూ, ఒక్కసారిగా ఇంగ్లీష్కి మారిపోయారు. ప్రపంచవ్యాప్తంగా తన వార్నింగ్ అర్థమయ్యేలా ఇంగ్లీష్‌లో హెచ్చరికలు పంపారు.
"బీహార్ నేల నుండి, నేను ప్రపంచానికి చెబుతున్నాను, భారతదేశం ప్రతి ఉగ్రవాదిని మరియు వారి వెనుక ఉన్నవారిని గుర్తించి మరీ శిక్షిస్తాం." అని ఆయన అన్నారు. ఈ దాడి పాకిస్తాన్ ప్రమేయంతో జరిగిందని భారత్ విశ్వసిస్తోంది. "మేము ఈ ఉగ్రవాదుల్ని ప్రపంచం చివర వరకు వెంబడిస్తాము. భారతదేశ స్ఫూర్తిని ఎప్పటికీ విచ్ఛిన్నం చేయలేరు. మొత్తం దేశం దృఢంగా ఉంది. మానవత్వాన్ని విశ్వసించే ప్రతీ ఒక్కరూ మాతో ఉన్నారు" అని ప్రధాని అన్నారు.
ఈ సందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. "మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదు" అని మోదీ స్పష్టం చేశారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

**మృతులకు ప్రధాని నివాళులు**

ఈ మేరకు గురువారం బిహార్ మధుబనిలో పంచాయతీరాజ్ దినోత్సవంలో పాల్గొన్న మోదీ, పహల్గాం ఉగ్రదాడిపై తొలిసారి మాట్లాడారు. ఉగ్రవాదులకు కలలో కూడా ఊహించని శిక్ష విధిస్తామని హెచ్చరించారు. ఉగ్రదాడికి పాల్పడిన వారు భారీ మూల్యం చెల్లించుకుంటారని పేర్కొన్నారు. తొలుత తన



ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు.

**ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారు!**

కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉందని మోదీ తెలిపారు. క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని చెప్పారు. ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయిందని, ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడని అన్నారు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి ఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయని చెప్పారు. బాధితులకు న్యాయం చేసేందుకు ప్రతి ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉందని చెప్పారు. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారని మోదీ హెచ్చరించారు.

**ఐకమత్య స్ఫూర్తిని బద్దలుకొట్టలేరు!**

అదే సమయంలో భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. మానవత్వాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ తమకు అండగా నిలిచారని అన్నారు. వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలుకొట్టలేరని మోదీ స్పష్టం చేశారు. ఏప్రిల్ 22న పహల్గాంలోని ప్రముఖ పర్యటక ప్రాంతమైన బైసరన్ లో ముష్కరులు జరిపిన దాడిలో 26 మంది మరణించిన విషయం తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చిన వారు పర్యటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు ముష్కరులు.

పహల్గాం ఉగ్రదాడి

## రాష్ట్రపతితో అమిత్ షా, జై శంకర్ భేటీ



దిల్లీ: పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ – పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపినఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు నిన్న ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్ర దాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు సమాచారం. ఈ భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు.
**కీలక దేశాల దౌత్యవేత్తలతో భేటీ :** పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా, కెనడాతో సహా G20 దేశాల ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.

## అమెరికన్లూ.. జమ్మూకశ్మీర్‌కు వెళ్లొద్దు..!



అమెరికా: పహల్గాం ఉగ్రదాడితో అమెరికా అప్రమత్తమైంది. తమ దేశస్తులు ఎవరూ జమ్మూ కశ్మీర్‌కు ప్రయాణాలు పెట్టుకోవద్దని అడ్వైజరీని జారీ చేసింది. ఉగ్రదాడులు, ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉందని పేర్కొంది. దీంతోపాటు భారత్-పాక్ సరిహద్దుకు 10 కిలోమీటర్ల సమీపంలోకి కూడా వెళ్లొద్దని తెలిపింది. "కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్‌లో ఉద్రిక్త పరిస్థితి తలెత్తే లేదా ఉగ్రదాడులు జరిగే ప్రమాదం ఉంది. ఆ ప్రాంతానికి వెళ్లవద్దు. తూర్పులద్ధాఖ్, దాని రాజధాని లేహ్‌కు వెళ్లొచ్చు. ఇక నియంత్రణ రేఖ వద్ద కూడా హింసాత్మక ఘటనలు జరగొచ్చు. కశ్మీర్‌లోయలోని శ్రీనగర్, గుల్‌మార్గ్, పహల్గామ్‌లో హింస చెలరేగవచ్చు. సైనిక ఘర్షణకు అవకాశాలు ఎక్కువగా ఉండటంతో సరిహద్దులకు 10 కిలోమీటర్ల వరకు వెళ్లవద్దు" అని అమెరికా విదేశాంగశాఖ పేర్కొంది. పహల్గాం దాడిని ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు తీవ్రంగా ఖండించారు. దాడి జరిగిన కొన్ని గంటల్లోనే ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. ఆయన నిన్న ప్రధాని మోదీకి నేరుగా కాల్ చేసి మాట్లాడారు. ఉగ్రవాదులను పట్టుకోవడంలో భారత్‌కు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు.




# బలమైన' భారత్ నిర్మించడానికి ఉక్కు-సంకల్పం

- 2047 నాటికి లక్ష్యాలను సాధిస్తామన్న ప్రధాని మోడీ
- 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదగటం ఖాయం
- మన భారత ఆర్థిక వ్యవస్థలో ఉక్కురంగానిది ప్రధాన భూమిక
- ఇండియా స్టీల్ 2025 సదస్సులు ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : 2 రోజులలో, మేము భారతదేశపు సూర్యోదయ రంగం, ఉక్కు రంగం యొక్క సంభావ్యత మరియు అవకాశాలపై విస్తృతమైన చర్చలు జరపబోతున్నాము. భారతదేశ పురోగతికి ఆధారమైన, అభివృద్ధి చెందిన భారతదేశానికి బలమైన పునాది అయిన, భారతదేశంలో పెనుమార్పులకు కొత్త పుంతలు తొక్కుతున్న రంగం. నేను మీ అందరినీ ఇండియా స్టీల్ 2025కి స్వాగతిస్తున్నాను.
ఈ ఈవెంట్ కొత్త ఆలోచనలను పంచుకోవడానికి, కొత్త భాగస్వామ్యాలను ఏర్పరచుకోవడానికి మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి కొత్త లాంచ్ ప్యాడ్గా ఉపయోగపడుతుందని నేను విశ్వసిస్తున్నాను. ఇది ఉక్కు రంగంలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇండియా స్టీల్ 2025 కార్యక్రమంలో ప్రసంగిస్తూ, ఆవిష్కరణ, సహకారం మరియు ప్రపంచ నాయకత్వానికి అద్భుతమైన పిలుపునిస్తూ భారతదేశ ఉక్కు పరిశ్రమ కొత్త క్షితిజాలపై దృష్టి సారిస్తోంది. అన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారతదేశం యొక్క ప్రయాణంలో ఉక్కు రంగం యొక్క కీలక పాత్రను ప్రధాన మంత్రి వీడియో సందేశం ద్వారా తన వ్యాఖ్యలలో హైలైట్ చేశారు.
జాతీయ ఉక్కు విధానం ప్రకారం, భారతదేశం 2030 నాటికి ఏటా 300 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దేశం యొక్క తలసరి ఉక్కు వినియోగం 98 కిలోగ్రాముల నుండి 160 కిలోగ్రాములకు అదే కాలక్రమంలో పెరగనుంది.
PM-గతి శక్తి నేషనల్ మాస్టర్ ప్లాన్ మ రియు ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం 'మేడ్ ఇన్ ఇండియా' ఉక్కును మాత్రమే ఉపయోగించాలనే ఆదేశం వంటి ప్రభుత్వ కార్యక్రమాలు ఈ పరివర్తన లక్ష్యాలను ముందుకు తీసుకువెళు తున్నాయి.
శక్తి-సమర్థవంతమైన మరియు తక్కువ-ఉద్గార ప్రక్రియలు, AI, ఆటోమేషన్ మరియు రీసైక్లింగ్పై దృష్టి సారించడంతో సాంకేతిక పురోగతులు కూడా దృష్టి సారించాయి. వ్యూహాత్మక రంగాల కోసం హై-గ్రేడ్ స్టీల్ ను ప్రవేశపెట్టడం మరియు ఏటా 25 మిలియన్ టన్నుల ఎగుమతి చేయాలనే ఆశయంతో, దేశం 2047 నాటికి గ్లోబల్ స్టీల్ హబ్‌గా మారడానికి సిద్ధంగా ఉంది.
ముడిసరుకు దిగుమతులపై ఆధారపడటం మరియు వేగవంతమైన గ్రీన్‌ఫీల్డ్ మైనింగ్ అవసరం వంటి సవాళ్లు భాగస్వామ్యాలు, మైనింగ్ సంస్కరణలు మరియు ప్రత్యామ్నాయ సాంకేతికతలను అన్వేషించడం ద్వారా పరిష్కరించబడుతున్నాయి.
ఈ దృఢమైన విధానంతో, భారతదేశం దేశ వృద్ధికి దోహదపడే మరియు గణనీయమైన ఉపాధి అవకాశాలను సృష్టించే స్థితిస్థాపకమైన మరియు విప్లవాత్మకమైన ఉక్కు పరిశ్రమను ఊహించింది.
ప్రపంచంలోని ఆధునిక ఆర్థిక వ్యవస్థల్లో ఉక్కు అస్థిపంజరం లాంటి పాత్రను పోషించింది. అది స్కై-స్క్రాపర్‌లు లేదా షిప్పింగ్, హైవేలు లేదా హై-స్పీడ్ రైలు, స్మార్ట్ సిటీలు లేదా పారిశ్రామిక కారిడార్‌లు కావచ్చు, ప్రతి విజయగాథ వెనుక ఉక్కు శక్తి ఉంది. నేడు భారతదేశం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ యొక్క సంకల్పాన్ని నెరవేర్చడంలో బిజీగా ఉంది.
ఈ లక్ష్యాన్ని చేరుకోవడంలో ఉక్కు రంగం పాత్ర కూడా తక్కువేమీ కాదు. ఈ రోజు భారతదేశం ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఉక్కు ఉత్పత్తిదారుగా అవతరించడం మాకు గర్వకారణం. జాతీయ ఉక్కు విధానం కింద 2030 నాటికి 300 మిలియన్ టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.
నేడు మన తలసరి ఉక్కు వినియోగం దాదాపు తొంభై ఎనిమిది కిలోగ్రాములు, ఇది కూడా 2030 నాటికి నూట అరవై కిలోగ్రాములకు పెరిగే అవకాశం ఉంది. ఈ పెరుగుతున్న ఉక్కు వినియోగం దేశ మౌలిక సదుపాయాలు మరియు ఆర్థిక వ్యవస్థకు బంగారు ప్రమాణంగా పనిచేస్తుంది. ఇది దేశం యొక్క దిశ మరియు ప్రభుత్వ సామర్థ్యం మరియు సమర్థతకు కూడా ఒక పరీక్ష.
అనేక రంగాల వృద్ధికి ఉక్కు ప్రధాన భాగం. అందువల్ల, ఉక్కు పరిశ్రమ కోసం ప్రభుత్వ విధానాలు భారతదేశంలోని అనేక ఇతర పరిశ్రమలను ప్రపంచవ్యాప్తంగా పోటీగా మార్చడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. మన తయారీ రంగం, నిర్మాణం, యంత్రాలు మరియు ఆటోమోటివ్ రంగం, నేడు ఇవన్నీ భారతీయ ఉక్కు పరిశ్రమ నుండి బలాన్ని పొందుతున్నాయి. ఈ సారి బడ్జెట్లో 'మేక్ ఇన్ ఇండియా'కు ఊతం ఇచ్చేందుకు మన ప్రభుత్వం నేషనల్ మ్యానుఫ్యాక్చరింగ్ మిషన్‌ను కూడా ప్రకటించింది. ఈ మిషన్ చిన్న, మధ్యతరహా మరియు పెద్ద అన్ని పరిశ్రమల కోసం.
నేషనల్ మ్యానుఫ్యాక్చ రింగ్ మిషన్ మన ఉక్కు పరిశ్రమకు కొత్త అవకాశాలను కూడా తెరుస్తుంది.

## పాక్ జాతీయులకు వీసా సేవలు నిలిపివేసిన భారత్



పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందిస్తోంది. దాయాది పాకిస్థాన్‌తో దౌత్య సంబంధాల పై కీలక నిర్ణయాలు తీసుకుం టోంది. తాజాగా పాక్ జాతీయు లకు వీసా సేవలు నిలిపివేసిం ది. వైద్య పరమైన వాటితో సహా ఆ దేశ ప్రజలకు ఇచ్చిన అన్ని వీసాలను రద్దు చేసింది. ఈ మేరకు మన విదేశాంగ శాఖ ఆదేశాలు ఇచ్చింది. "పాక్ జాతీయులకు భారత్ జారీ చేసిన అన్ని చెల్లుబాటు అయ్యే వీసాలు 2025 ఏప్రిల్ 27 నుంచి రద్దుకానున్నాయి. ఆ దేశీయులకు జారీ చేసిన అన్ని మెడికల్ వీసాలు ఏప్రిల్ 29 వరకు మాత్రమే చెల్లుబాటు అవుతాయి. ఈ గడువు ముగిసేలోగా వారంతా భారత్‌ను వీడివెళ్లిపోవాలి. ఈ దేశ పౌరులు పాక్‌లో పర్యటించవద్దని సూచిస్తున్నాం" అని విదేశాంగ శాఖ గురువారం ప్రకటన విడుదల చేసింది. ఇదిలా ఉంటే.. పహల్గాం ఘటన తర్వాత ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సీసీఎస్) సమావేశమైన సంగతి తెలిసిందే. ఆ తర్వాత కొన్ని కీలక నిర్ణయాలు వెలువడ్డాయి. భారత్‌లోని పాకిస్థాన్ దౌత్య కార్యాలయాల్లో పనిచేస్తో న్న ఆ దేశ సైనిక సిబ్బంది, అధికారులను అవాంఛిత వ్యక్తులుగా ప్రకటిస్తూ నిర్ణయం తీసుకో వడంతో పాటు వారు దేశం వీడి వెళ్లేందుకు వారం గడువు విధించారు. సార్క్ వీసా మినహాయింపు పథకం ద్వారా మన దేశంలో పర్యటిస్తున్న పాకిస్థాన్ జాతీయులకు అనుమతుల రద్దు చేస్తున్నట్లు చెప్పారు. మే ఒకటో తేదీలోగా దేశం వీడి వెళ్లిపోవాలని ఆదేశించారు. ఈ క్రమంలో తాజాగా విదేశాంగ శాఖ ఆ దేశ ప్రజలనుద్దేశించి సవివర ప్రకటన విడుదల చేసింది. ఇక ఇప్పటికే పాక్ జాతీయులు అమృత్‌సర్‌లోని అటారీ- వాఘా రోడ్డు మార్గం ద్వారా భారత్‌ను వీడుతున్నారు. దీనిలో భాగంగా పలు పాకిస్థానీ కుటుంబాలు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్ వద్దకు చేరుకున్నాయి. "దిల్లీలో ఉన్న మా బంధువులనుకలిసేందుకు ఏప్రిల్15న మేం భారత్ వచ్చాం. మా వీసా గడువు 45 రోజులు ఉంది" అని ఓ పాక్ కుటుంబం వెల్లడించింది. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3గంటల సమయం సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదు లు పర్యటకులను చుట్టుముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఇది సీమాంతర కుట్రే అని, సూత్రధారులను దోషులుగా నిలబెడతామని మన ప్రభుత్వం స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

## సింధూ జలాల ఒప్పందం నిలిపివేత

**పాక్ పిచ్చి ప్రేలాపనలు**



పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రవాదుల పాశవిక దాడిని తీవ్రంగా ఖండించిన భారత్.. పాకిస్థాన్‌కు గట్టి షాకిచ్చింది. సీమాంతర ఉగ్రవాదానికి ముగింపు పలికే వరకు దాయాదితో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తు న్నట్లు ప్రకటించింది. దీనిపై తాజాగా పాక్ స్పందిస్తూ అక్కసు వెళ్లగక్కింది. "సింధూ నదీ జలాల ఒప్పందం అమలును నిలిపివేస్తూ భారత్ తీసుకున్న నిర్ణయం చట్టవిరుద్ధం. ప్రపంచ బ్యాంకు వంటి అంతర్జాతీయ సంస్థలు మధ్యవర్తిగా ఉన్న ఈ ఒప్పందం నుంచి ఏకపక్షంగా వైదొలిగే అవకాశం లేదు. ఈ చర్యతో నీటి యుద్ధానికి తెరతీస్తున్నారు.
ఈ జలాల్లో ప్రతి నీటి చుక్కా మాదే..! ఈ హక్కును మేం చట్టపరంగా,రాజకీయంగా,అంతర్జాతీయంగాపూర్తిశక్తితో కాపాడుకుంటాం" అని పాకిస్థాన్‌మంత్రి అవాయిస్ లెఘూరీ ఓపోస్ట్‌లో రాసుకొచ్చారు.
అయితే ఏ దేశంతో కుదుర్చుకున్న ఒప్పందాన్నైనా రద్దుచేసుకునే హక్కు భారత్‌కు ఉంటుంది. అంతర్జాతీయ ఒప్పందాలకుసంబంధించిన వియన్నా ఒప్పందం పై భారత్ సంతకం చేయలేదు. కాబట్టి పాక్ ఏకోర్టుకువెళ్లినా, అంతర్జాతీయ సంస్థకు వెళ్లినా వారు ఎటువంటి తీర్పు ఇచ్చినా భారత్‌కు వర్తించదు.
**పాకిస్థాన్‌కీలక భేటీ :** మరోవైపు భారత్ తీసుకున్న నిర్ణయాలపై చర్చించేం దుకు పాక్ గురువారం కీలక సమావేశం నిర్వహించింది. ఇస్లామాబాద్‌లో ఆ దేశ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జాతీయ భద్రతా కమిటీ సమావేశం జరిగింది. ఈ భేటీలో పాక్ సైన్యానికి చెందిన ఉన్నతాధికారులు, మంత్రులు, భద్రతా కమిటీ సభ్యులు, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.
భారత నిర్ణయాలకు వ్యతిరేకంగా పాక్ విదేశాంగ శాఖ చేసిన ప్రతిపాదనలను ఈ సమావేశంలో చర్చించనున్నారు. ఈ పరిణామాలపై చట్టపరంగా ముందుకెళ్లేఅంశాలను పరిశీలించినట్లు సమాచారం. 1960ల్లో భారత్, పాక్ మధ్య సింధూ నదీ జలాల ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఉగ్రదాడి దృష్ట్యా దీని అమలును న్యూదిల్లీ నిలిపివేసింది. ఇది దాయాదికి కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఈ ఒప్పందం నిలిపివేత పాకిస్థాన్‌ను ఎండబెట్టే అవకాశాలున్నాయి.
ఆ దేశంలో నీటి సరఫరా అత్యధికంగా సింధూ జలాలపైనే ఆధారపడింది. అక్కడ వ్యవసాయానికి వాడే నీటిలో 80శాతం ఈ ఒప్పందం కింద లభించేదే. పాకిస్థాన్ జీడీపీలో 25శాతం ఈ నదుల నుంచే లభిస్తోం దంటే.. భారత నిర్ణయం ఆ దేశాన్ని భవిష్యత్తులో ఎలా ప్రభావితం చేయనుందో అర్థం చేసుకోవచ్చు..!

వాణిజ్య ఒప్పందంపై చర్చలు మొదలు..


# భారత్ సుంకాలు తగ్గిస్తుందన్న ట్రంప్

భారత్ సుంకాలు తగ్గిస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. కొన్ని రకాల వస్తువులపై భారత్ సుంకాలు తగ్గించనుందనే విషయం తన దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ఓవల్ ఆఫీస్‌లో పాత్రికేయుల తో ఈమేరకు మాట్లాడారు.
అయితే ఏ ఉత్పత్తులపై తగ్గింపు ఉంటుందనేవిషయాన్నిమాత్రం వెల్లడించలేదు. ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ)పై భారత్, అమెరికా అధికారులు ఈనెల 23న వాషింగ్టన్‌లో చర్చలు ప్రారంభించారు. భారత్‌తో ఒప్పందం వల్ల అమెరికా వస్తువులకు కొత్త మార్కెట్లు తెరచుకుంటా యని, ఇరు దేశాల్లోని ఉద్యోగులు, రైతులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు కొత్త అవకాశాలు వస్తాయని ఇప్పటికే అమెరికా పేర్కొంది. టారిఫ్, టారిఫేతర అడ్డంకులను అమెరికా తగ్గించుకోవాలని అనుకుంటున్నట్లు యూఎస్ ట్రేడ్ రిప్రజెంటేటివ్ పేర్కొన్నారు.
ఈ ఒప్పందానికి సంబంధించిన షరతుల(టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్)కు ఇరు దేశాలు తుదిరూపునిచ్చాయి కూడా. 90 రోజుల పాటు టారిఫ్ అమలుకు అమెరికా విరామం ప్రకటించిన నేపథ్యంలో ఈ మూడు రోజుల చర్చలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.
భారత్ తరఫు బృందానికి వాణిజ్య విభాగ అదనపు కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ నేతృత్వం వహిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన



టారిఫ్‌లపై చాలా దేశాలు ప్రతీకార చర్యలకు సిద్ధమవుతున్న వేళ భారత్ మాత్రం విభిన్నంగా ఆలోచించి.. ప్రతి సుంకాలకు బదులుగా అగ్రరాజ్యంతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చు కోవడంపై దృష్టిసారించింది. ఇటీవల ప్రధాని మోదీ అమెరికా పర్యటన సందర్భంగాఇరుదేశాల మధ్య వాణిజ్య ఒప్పందానికి అడుగులు పడిన సంగతి తెలిసిందే. పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా ఒప్పందం చేసుకునేలా దేశాధినేతలు అంగీకారం తెలిపారు. ఈ నేపథ్యంలోనే చర్చలు జరుగుతున్నాయి.

# రష్యాపై ఆంక్షలు తొలగించడం లేదు: మార్కో రూబియో



రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం ముగించాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. ఈక్రమంలో మాస్కోతో సంబంధాలు బలోపేతం చేసుకోవాలని భావిస్తూ.. ఆ దేశంపై గతంలో విధించిన ఆంక్షలను తొలగించాలని ట్రంప్ యోచిస్తున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే, ఈ వార్తలను తాజాగా అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఖండించారు. ఈమేరకు ఆయన ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. రష్యాపై ఆంక్షలు ఎత్తివేతకు సంబంధించి ఆ దేశంతో అగ్రరాజ్యం చర్చలు జరుపుతున్నట్లు ఓ వార్తా పత్రిక ప్రచురించిన కథనాన్ని రూబియో పంచుకున్నారు. ఇది పూర్తిగా మీడియా విధానంలో అవకతవకలని విమర్శించారు. 'ఈ వార్త పూర్తిగా అవాస్తవం. ఉక్రెయిన్‌లో శాంతి నెలకొల్పిన నేపథ్యంలో రష్యాపై ఆంక్షలు ఎత్తివేతలపై నేను లేక, పశ్చిమాసియాలో యూఎస్ రాయబారి స్టీవ్ విట్‌కాఫ్ గానీ ఎలాంటి చర్చలు చేయలేదు' అని రూబియో పోస్టులో స్పష్టం చేశారు. రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధాన్ని ముగించే చర్చల్లో భాగంగా మాస్కోకు చెందిన కొన్ని సంస్థలు, వ్యక్తులకు ఉపశమనం కల్పించేలా ట్రంప్ సర్కారు చర్యలు తీసుకొంటున్నట్లు ఇటీవల పలు ఆంగ్ల మీడియాల్లో కథనాలు వెలువడ్డాయి. ఇందుకు సంబంధించిన ముసాయిదా జాబితాను సిద్ధం చేయాలని విదేశీ వ్యవహారాలు, ట్రెజరీ మంత్రిత్వ శాఖలను వైట్‌హౌస్ కోరినట్లు అందులో వెల్లడించాయి. రష్యన్ ఒలిగార్క్‌లపైనా ఆంక్షలు ఎత్తివేసే అవకాశాలున్నాయని, రానున్న రోజుల్లో మాస్కో ప్రతినిధులతో అగ్రరాజ్యం అధికారులు చర్చలు జరపనున్నట్లు తెలిపాయి. అయితే అవి అవాస్తవమని తాజాగా రూబియో ఖండించారు.
కాగా.. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు ట్రంప్ ప్రయత్నిస్తున్నారు. ఈక్రమంలో శాంతి ఒప్పందంపై ఇరుదేశాల అధినేతలతో అగ్రరాజ్యం ప్రతినిధులు చర్చలు జరుపుతున్నాయి. మరోవైపు.. ఇరుదేశాలు మాత్రం దాడులను కొనసాగిస్తున్నాయి. ఈస్టర్ సందర్భంగా తాత్కాలిక కాల్పుల విరమణ పాటిస్తామని ప్రకటించిన రష్యా.. కీవ్‌పై ఆదివారం పదులకొద్దీ డ్రోన్, బాంబు దాడులకు పాల్పడినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. కీవ్ బలగాలూ దాడులు కొనసాగించాయని రష్యా అధికారులు వెల్లడించారు.

"వాణిజ్యం రద్దు, ఎయిర్ స్పేస్ మూసివేత, సైన్యానికి సెలవులు రద్దు"

## భారత్‌పై పాక్ ప్రతీకార చర్యలు

పాకిస్తాన్: పాకిస్తాన్, భారత్ చర్యలపై ప్రతీకార చర్యలకు దిగింది. గురువారం పాకిస్తాన్ "సిమ్లా ఒప్పందం" సహా భారత్‌తో ఉన్న అన్ని ద్వైపాక్షిక ఒప్పందాలను నిలుపుదల చేసుకునే హక్కును వినియోగిం చుకుంటామని తెలిపింది. పాక్ ప్రధాని షహబాజ్ షరీఫ్ అధ్యక్షతన ఈ రోజు జాతీయ భద్రత కమిటీ (ఎన్ఎస్‌సీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆర్మీ అధికారులతో పాటు ఆ దేశంలోని కీలకఅధికారులు హాజరయ్యారు. పాకిస్తాన్ "సింధు జలాల ఒప్పందాన్ని" భారత్ రద్దు చేయడాన్ని తీవ్రంగా తిరస్కరిస్తు న్నట్లు ప్రకటించింది. సింధు జలాల ఒప్పందం ప్రకారం, పాకిస్తాన్‌కి చెందిన నీటి ప్రవాహాన్ని ఆపడానికి లేదా మళ్లించడానికి చేసే ఏ ప్రయత్నాన్నైనా పాకిస్తాన్ తీవ్రంగా తిరస్కరిస్తున్నట్లు చెప్పింది. దిగువ నదీ తీరహక్కులను ఆక్రమించడాన్ని "యుద్ధచర్య"గా భావిస్తున్నట్లు పేర్కొంది. పహల్గామ్ ఉగ్రదాడి తో భారత్ ఇప్పటికే పాకిస్తాన్‌తో దౌత్య సంబంధాలు పూర్తిగా తగ్గించుకుంది. పాక్ జాతీయులకు వీసాలు రద్దు చేసింది. ఇండస్ వాటర్ ట్రిటీని రద్దు చేసింది. పాకిస్తాన్-భారత్ సరిహద్దును మూసేసింది. దీంతో ఇప్పుడు పాకిస్తాన్ కూడా ప్రతీకార చర్యలకు దిగుతోంది. "భారతదేశ యాజమాన్యంలోని లేదా భారత్ దేశం నిర్వహించే అన్ని విమానయాన సంస్థలకు పాకిస్తాన్ గగనతలా న్ని తక్షణమే మూసేస్తున్నాం" అని పాకిస్తాన్ ప్రకటించింది. వాఘా సరిహద్దు పోస్టును మూసేస్తున్నామని, హైకమిషన్ సంఖ్యను 30కి తగ్గిస్తామని మరియు భారత హైకమిషన్ నుండి రక్షణ సేవల అధికారులను బహిష్కరిస్తామని కూడా ఇది పేర్కొంది. మరోవైపు, పాకిస్తాన్ తన యుద్ధ విన్యాసాలను ఎక్కువ చేసింది.





# గ్రూప్ 1పై విచారణ చేయాలని సిబిఐకి ఫిర్యాదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ గ్రూప్ 1పై సమగ్ర విచారణ చేయాలని సీబీఐకి జక్కని సంజయ్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ వన్ ఉద్యోగాల నియామకాల్లో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టాలని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ పేద ఉద్యోగ అభ్యర్థులకు న్యాయం చేయాలని ఢిల్లీలోని సిబిఐ కేంద్ర కార్యాలయంలో సిబిఐ డైరెక్టర్ జనరల్ గారికి బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా జక్కని సంజయ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా భర్తీ చేస్తున్న గ్రూప్ వన్ ఉద్యోగాల్లో అవకతవకలు జరిగాయని, గతములో అమలులో ఉన్న మార్గదర్శకాలు, ప్రభుత్వ ఉత్తర్వులు జీవో 55 ను రద్దు చేసి జీవో 29 జారీ చేసింది, తద్వారా బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు, మెరిట్ కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఉద్యోగార్థులను రిజర్వేషన్ కేటగిరిలో మాత్రమే భర్తీ చేస్తూ మిగతా 50 శాతంలో కేవలం అగ్రవర్ణాలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారని, వాస్తవానికి 50 శాతం లో రిజర్వేషన్లు అమలు చేస్తూ మిగతా 50% లో మెరిట్ కలిగిన అభ్యర్థులకు చేయాల్సిన భర్తీని పక్షపాత ధోరణితో ప్రభుత్వం తప్పుడు పద్ధతిని అవలంబిస్తుందని సిబిఐ తగిన విచారణ చేపట్టి 20వేల మంది ఉద్యోగాలుకు న్యాయం చేయాలని డైరెక్టర్ జనరల్ ను కోరారు, తెలుగు మీడియం అభ్యర్థులు రాసిన పరీక్ష పత్రాలను సరైన పద్ధతిలో పరిశీలించకపోవడం వల్ల వారికి మార్కులు తక్కువగా చూపెట్టడం ద్వారా పదివేల మంది ఉద్యోగార్థులు నష్టపోతున్నారని సిబిఐ కి రాసిన లేఖలో తెలిపారు. 563 ఉద్యోగాలకు గాను పారదర్శకత లేకపోవడం ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధికి, వైఫల్యానికి నిదర్శనం అని కాబట్టి పేద విద్యార్థులకు న్యాయం చేయడానికి సిబిఐ స్పందించి సుమోటోగాకే స్వీకరించి గ్రూప్ వన్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు చాపర్తి కుమార్ గాడిగే, బత్తుల రాంనర్సయ్య, ఢిల్లీ ప్రతినిధి చతుర్భుజ్ తదితరులు పాల్గొన్నారు.

# 'ప్రపంచానికి దారిచూపేలా భారత్ సమ్మిట్ 2025'

- హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లోని నోవాటెల్ హెూటల్‌లో 25, 26 తేదీల్లో భారత్ సదస్సు
- రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహణ
- 100కు పైగా దేశాల నుంచి ప్రతినిధులు
- రాహుల్ గాంధీ, ఖర్గే కీలకోపన్యాసం
- నేడు హైదరాబాద్ డిక్లరేషన్ ఆవిష్కరణ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 25, 26 తేదీల్లో 'భారత్ సదస్సు-2025' నిర్వహించనుంది. ఈ సదస్సులో 100కు పైగా దేశాల నుండి 450 మందికి పైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు భారత్ సమ్మిట్ 2025. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 25, 26 తేదీల్లో'భారత్ సదస్సు-2025' నిర్వహించనుంది. ఈ సమ్మిట్ లో ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి 450 మందికి పైగా ప్రతినిధులు పాల్గొననున్నారు.

అంతేకాక 100కు పైగా ప్రగతిశీల రాజకీయ పార్టీలు, 40 నుంచి 50 మంది వరకు మంత్రులు, మరో 50 మంది వరకు ఎంపీలు, సెనేటర్లు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. అయితే తాజాగా భారత్ సమ్మిట్ 2025 కు తగిన ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందుకు సంబంధించిన వీడియోను తన అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం పోస్ట్ చేసింది. ప్రపంచానికి దారి చూపేలా భారత్ సమ్మిట్ 2025 అని క్యాప్షన్ ఇచ్చింది.

ఇక హైదరాబాద్ వేదికగా నిర్వహించబోయే భారత్ సమ్మిట్ 2025 అనేది చరిత్రలో నిలిచిపోతుందని తాజాగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భారత్ సమ్మిట్ ద్వారా తెలంగాణకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని భట్టి అన్నారు. సమ్మిట్ నిర్ణయాలను తెలంగాణలో అమలు చేస్తామని, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ ప్రతినిధులకు పరిచయం చేస్తామని తెలిపారు.

**హైదరాబాద్ డిక్లరేషన్‌ఆవిష్కరణ :** సదస్సులో అంతర్జాతీయ న్యాయం, సమానత్వం, ప్రగతిశీల సహకారం వంటి అంశాలపై ఉన్నత స్థాయి ద్వైపాక్షిక, సైద్ధాంతిక చర్చలు జరుగుతాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు ప్యానెల్ డిస్కషన్స్ ఉంటాయి. 25న 'హైదరబాద్ డిక్లరేషన్'ను ఆవిష్కరించనున్నారు. లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే కీలకోపన్యాసం చేయనున్నారు.

ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా ప్రసంగిస్తారు. అర్జెంటినా విదేశాంగ మాజీ మంత్రి జోర్జ్ టయానా, కొలంబియా కార్మిక శాఖ మాజీ మంత్రి, సెనేటర్ క్లారా లోపెజ్ ఓబ్రెగాన్, స్వీడన్ విదేశాంగ మాజీ మంత్రి అన్ లిండె, క్యూబా కమ్యూనిస్టు పార్టీ అంతర్జాతీయ వ్యవహారాల హెడ్ ఎమిలియో లొజాడా, మలేషియా న్యాయ శాఖ మంత్రి ఎం.కుల సేగరన్లతో పాటు దేశంలోని ప్రముఖ రాజకీయ పార్టీ నాయకులు దిగ్విజయ్ సింగ్, పవన్ ఖేరా, సుప్రియా శ్రీనాటె, సల్మాన్ ఖుర్షీద్, జ్యోతిమణి తదితరులు సదస్సుకు హాజరు కానున్నారు.

**తొలిసారిగా సదస్సు : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 140 సంవత్సరాలు కావడం, అలీన ఉద్యమానికి బీజాలు వేసిన బాండుంగ్ సదస్సు 70వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రెండు రోజుల భారత్ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించబోతోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.

ప్రపంచంలో భౌగోళిక, రాజకీయ, ఆర్థిక, ప్రజాస్వామికంగా పెను మార్పులు సంభవిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రభుత్వం తొలిసారిగా ఈ సదస్సును నిర్వహిస్తుందన్నారు.

తమ నాయకుడు రాహుల్ గాంధీ స్వప్నమైన 'న్యాయ్'ను ప్రతిబింబించేలా ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలపై చర్చలు ఉంటాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్దేశించిన 'తెలంగాణ రైజింగ్ పై కూడా చర్చిస్తామని పేర్కొన్నారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టడంపై అంతర్జాతీయ ఇన్వెస్టర్లు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వివరిస్తామని తెలిపారు.

# 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాల్సిందే

- ప్రధానిని కలిసి రాష్ట్ర ప్రతినిధులు బీసీ రిజర్వేషన్‌ను ఒప్పించాలి
- కామారెడ్డి డిక్లరేషన్‌లో ఆరు నెలల్లో అమలు చేస్తామన్నారు
- ఏడాది పూర్తయిన 42 శాతం రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయట్లేదు
- బీసీ ఇంటలెక్షన్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు
- బీసీ రిజర్వేషన్ల అమలుకై లక్షలాది మందితో సభలు ఏర్పాటు చేసి బీసీలను చైతన్య పరుస్తాం
- బీసీ బిల్లు ఆమోదం పొందడానికి అన్ని వర్గాల మద్దతు కూడగడతాం
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని నడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు చేస్తూ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని బీసీ మేధావులు రాష్ట్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో 42 శాతం రిజర్వేషన్ల అమలుపై ఒక మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి గణేశా చారి బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా బిసి ఇంటెలెక్చ్యువల్ ఫోరం చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్‌లు హాజరయ్యారు.

ఈ సందర్భంగా టీ చిరంజీవులు మాట్లాడుతూ పహల్గాన్ కాశ్మీర్‌లో 28 మంది పర్యాటకుల మరణాన్నీ ఖండించడం జరిగింది. ఒక నిమిషం మౌనం పాటించారు.

అదేవిధంగా 42% రిజర్వేషన్ అమలుకై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అఖిల పార్టీల సమావేశం నిర్వహించి కేంద్రానికి బృందాన్ని తీసుకెళ్లి ప్రధానమంత్రిని కలిసి వారిని ఒప్పించి ఈ 42% రిజర్వేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ లో అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోని 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పింది. కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బాధ్యత తీసు కోవాలని కోరడం జరిగింది.

జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 42 శాతం రిజర్వేషన్ పై కేంద్రానికి బృందాన్ని తీసుకెళ్లాలని కోరడం జరిగింది అదేవిధంగా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలు తిరిగి ప్రజల్ని చైతన్యవంతం చేసి జూన్ మొదటి వారంలో లక్షల మందితో సమావేశం నిర్వహిస్తామని తెలియజేయడం జరిగింది.

అదేవిధంగా జాతీయ స్థాయిలో బీసీ రిజర్వేషన్ బిల్లు పై మద్దతు కూడగట్టడానికి వివిధ రాష్ట్రాలు ముఖ్యంగా తమిళనాడు, బీహార్‌లో మే నెలలో పర్యటించి వార్ని మద్దతు కోరతామని తెలిపారు. ఈ కార్యక్రమము లో బాలరాజు గౌడ్, శ్యామ్,కులకచర్ల శ్రీనివాస్, బిసి ఇంటెల్లే ఫోరమ్‌కు సంబందించిన పిడికిలి రాజు, కె వి గౌడ్, చెన్న శ్రీకాంత్, కొండల్ గౌడ్ మొదలగు వారు పాల్గొని ప్రసంగించారు.

# కాంగ్రెస్ పెహల్గాం సంఘటనను రాజకీయం చేస్తుంది

### రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాంగ్రెస్ పార్టీ పెహల్కం ఘటనను రాజకీయం చేస్తుందని బిజెపి రాజ్యసభ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్ ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన జమ్మూ కాశ్మీర్, పెహల్గం దుర్ఘటనలో మరణించిన వారికి సంతాపసూచకంగా మౌనం పాటిస్తున్న బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు బిజెపి పార్లమెంటరీ బోర్డు సభ్యులు, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కే లక్ష్మణ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (సంస్థగత) చంద్రశేఖర్ తివారి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి బిజెపి నాయకులు పాల్గొన్నారు. మీడియా సమావేశంలో రాజ్యసభ సభ్యుడు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ మాట్లాడారు. పెహల్గామ్ ఉగ్రదాడి ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. పెహల్గామ్ ఉగ్రదాడిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశమై.. ఈ ఘటన పట్ల రాజకీయపరమైన వ్యాఖ్యానాలు చేస్తూ, రంధ్రాన్వేషణ చేస్తోందన్నారు.భద్రతా వైఫల్యం, నిఘా విభాగాల వైఫల్యాల వల్లనే ఉగ్రదాడి జరిగిందని మాట్లాడుతున్నారు.బిజెపి దీన్ని పూర్తిగా రాజకీయం చేస్తూ, సోషల్ మీడియా వేదికగా ఈ దుర్ఘటనను ఎక్స్ప్లాయిడ్ చేస్తున్నదని కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. అంతేకాకుండా, బారతీయ జనతా పార్టీ ప్రజల మధ్య విభజన ప్రయత్నాలకు పూనుకుంటుందని వారు ప్రస్తావించారు. పహల్గామ్ ఉగ్రదాడి ఘటన పట్ల దేశవ్యాప్తంగా ప్రజల ఆగ్రహం పెరుగుతున్న వేళ, భారతీయుల రక్తం మరిగిపోతుంటే.. కాంగ్రెస్ పార్టీ ఈ ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ, దాన్ని ఉగ్రదాడిగా కాకుండా పొలిటికల్ పాయింట్లు గెయిన్ చేసే ఓ ఈవెంట్ గా మార్చడం దురదృష్టకరం. కాంగ్రెస్ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది కాంగ్రెస్ దివాళాకోరుతనానికి మరో పరాకాష్ట అని అన్నారు. గత మూడు రోజులుగా ఎంపీలందరం కశ్మీర్ లో పార్టీలకతీతంగా పీఏసీ మీటింగ్‌లో భాగంగా కొన్ని పర్యటనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీలంతా అభివృద్ధిని చూసి ఆశ్చుర్యాన్ని వ్యక్తం చేశారు. చాలా ఏళ్ల తర్వాత ఈ ప్రాంతానికి రావడం, అక్కడ చూసిన అభివృద్ధి, ఆహ్లాదకరమైన వాతావరణం దాల్ లేక్ లాంటి సరస్సులు పూర్తిగా మురికికూపంగా మారిపోయిన సంఘటనల నుంచి.. ఇప్పుడు గొప్ప ఆహ్లాదకరమైన సరస్సులుగా మారడాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.మోదీ ప్రభుత్వం ఇక్కడి సరస్సును పూర్తిగా ప్రక్షాళన చేసి, డ్రైనేజ్ పైపులైన్లతో మురికి నీరు తొలగించడం జరిగిందన్నారు.

# ఆదర్శ ఉపాధ్యాయుల అపూర్వ సమ్మేళనం

- సమాజంతో మమేకం కావాలి
- పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో గురువుల సందేశం
- 32 ఏళ్ల తర్వాత అద్భుత కలయిక



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ప్రభుత్వ ఉపాధ్యాయ శిక్షణ కేంద్రం డైట్‌లో 32 సంవత్సరాల తర్వాత ఆనాడు చదువుకున్న ఛాత్రోపాధ్యాయులు గురువారం అపూర్వ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అప్పటి గురువులతో పాటు ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో పనిచేస్తున్నటువంటి పలువురు ఉపాధ్యాయులు హాజరైనారు. డైట్ కళాశాలలో తాము చదువుకున్న మధురస్మృతులను గుర్తు చేసుకుంటూ రోజంతా ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తమ పూర్వస్మృతులను గుర్తు చేసుకుంటూ, ఉపాధ్యాయులుగా తాము సాధించిన విజయాలను, వ్యక్తిగత విషయాలను మిత్రులతో పంచుకుంటూ ఉల్లాసంగా గడిపారు. సరస్వతి ప్రార్థనతో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తమతోపాటు విద్య నభ్యసించి నేడు ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న డాక్టర్ కే మల్లేశం కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. తమకు చదువు చెప్పిన గురువులు తోటి మిత్రులు కొంతమంది చనిపోగా రెండు నిమిషాలు మౌనం పాటించి వారికి సంతాపం ప్రకటించారు. అప్పటి గురువులు ప్రిన్సిపాల్ బాలయ్య,రాంప్రసాద్, రాజేశ్వరరావు, వజ్రయ్య, సుదర్శన్ రెడ్డి, సత్యనారాయణ, బసవరాజు, విష్ణుమూర్తి ఈ కార్యక్రమంలో హాజరై తమ సందేశాలను వినిపించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1992 93 లో టిటిసి విద్యను అభ్యసించి నేడు ఆదర్శ ఉపాధ్యాయులుగా ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో అవార్డులు పొందిన ఉపాధ్యాయులందరూ తమ విద్యార్థులే కావడం గర్వకారణంగా ఉందన్నారు.

పేద బడుగు బలహీనవర్గాల ప్రజల పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు వస్తున్నందున వారిని తమ పిల్లలుగా భావించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ వారి భావి జీవితానికి చక్కని పునాదులు వేయాలని సూచించారు. అనంతరం బ్యాచ్ విద్యార్థులందరూ తమ గురువు లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరాజు, భాస్కర్, బైరెడ్డి వెంకటరెడ్డి, హరిత, సుజాత, అంకం శ్రీనివాస్, ఆర్ లక్ష్మణరావు, రాజ నరేష్ జి వెంకటేశ్వర్లు, ఆర్ శ్రీనివాస్ బుచ్చి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# అడ్వర్టైజ్మెంట్ అవినీతిపై విచారణ చేయాలి

- నవనిర్మాణ సంస్థ యాజమాన్యంపై అనేక ఆరోపణలు, కోర్టు వివాదాలు
- 10 కోట్ల బిడ్ కంపెనీలను కాదని 63 లక్షలు బిడ్ వేసిన సంస్థకు అప్పగింత
- ప్రభుత్వంలోని పెద్దల ఒత్తిడి వల్లనే నవనిర్మాణ సంస్థకు టెండర్ అలాట్ చేశారు
- ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించే టెండర్లను రద్దు చేయాలి: సోషల్ జస్టిస్ పార్టీ డిమాండ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ పరిధిలో లెడ్ అడ్వర్టైజ్మెంట్ బోర్డుల ఏర్పాటు కొరకు పిలిచిన టెండర్ల లో అవకతవకలు జరిగాయని సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా నేతలు ఆరోపించారు. గురువారం నాడు హైదరాబాదులోని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ కె.వి గౌడ్, పార్టీ అధికార ప్రతినిధి కొండల గౌడ్, ఉపాధ్యక్షులు చెన్న శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి బాలస్వామి, మహిళా విభాగం అధ్యక్షురాలు గౌలికార్ సోనీ, న్యాయ విభాగం ఇంచార్జ్ హరి కోయిల్ కార్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు చామకూర రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి 100 కోట్లు నష్టం వచ్చే విధంగా తక్షణమే లెడ్ అడ్వర్టైజింగ్ ప్రదర్శన నిలిపివేసి టెండర్ అలాట్మెంట్ పై పై సమగ్ర విచారణ జరిపించాలని వారు డిమాండ్ చేశారు. సోషల్ జస్టిస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ కె వి గౌడ్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల్లో కేవలం రెండు అడ్వర్టైజ్మెంట్ సంస్థలను పెంచి పోషించి, వందలాది అడ్వర్టైజింగ్ ఏజెన్సీలను ముంచి వేలాది కుటుంబాల ఉపాధి మింగేశారు అని, కాంగ్రెస్ పార్టీ వస్తే తమ బతుకుల్లో మార్పు వస్తదేమో అని భావించారు. మేము రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసేది ఏమిటి అంటే నోటిఫైడ్ ఏరియా కమిటీ అధికారులు ఉద్దేశపూర్వకంగా చేసిన ఈ టెండర్ అలాట్మెంట్ వ్యవహారంపై తక్షణమే సమగ్ర విచారణ జరపాలని అప్పటివరకు అడ్వర్టైజ్మెంట్ ప్రదర్శన ఆపాలని నవనిర్మాణ అసోసియేట్స్ ఏజెన్సీ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కేవీ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెన్నా శ్రీకాంత్, జాతీయ అధికార ప్రతినిధి వేముల కొండల్, సంయుక్త కార్యదర్శి బాలస్వామి, మహిళా విభాగం అధ్యక్షురాలు గౌలికార్ సోనీ, న్యాయ విభాగం ఇంచార్జ్ హరి కోయిల్ కార్ పాల్గొన్నారు.

# ఈ దేశంపై మీకు ప్రేమ లేదా?

### మెదక్ ఎంపీ రఘునందన్ ఫైర్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: టెర్రరిస్ట్ సంస్థలపై మోదీ ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఉగ్రదాడిపై సోకాల్డ్ సెక్యులర్ మేధావులు ఎందుకు మాట్లాడటం లేదని ఘునందన్ రావు ప్రశ్నించారు. జమ్మూ కశ్మీర్లోని పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఖండించారు. ఈ సందర్భంగా అమరులకు సంతాపం తెలిపారు. పహల్ గామ్ లో తీవ్ర వాదుల చర్య దుర్మార్గమైనదని అన్నారు. ఇవాళ(గురువారం) సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ... అన్యపుణ్యం తెలవని 27మంది పర్యాటకులను ఉగ్రవాదులు దుర్మార్గంగా చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లినప్పుడల్లా దేశంలో అలజడులు జరుగుతున్నాయని ఆరోపించారు. జమ్మూ కశ్మీర్ లో తెలంగాణకి చెందిన 150మంది పర్యాటకులు ఉన్నారని తెలిపారు. ఈ దాడి ఘటనపై సోకాల్డ్ సెక్యులర్ మేధావులు ఎందుకు నోరు మెదపడం లేదని.. వారికి దేశం పట్ల ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. స్టాలిన్, కమలాసన్, ప్రకాశ్ రాజ్ ఎందుకు జమ్మూ కశ్మీర్ ఘటనపై నోరు మెదపడం లేదని.. ఈ దేశంపై మీకు ప్రేమ లేదా అని ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. టెర్రరిస్ట్ సంస్థలపై మోదీ ప్రభుత్వం ఖచ్చితంగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాబర్ట్ వాద్రా బీజేపీపై బురదజల్లటం మానుకోవాలని.. ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ నిర్ణయాల వల్ల హైదరాబాద్లో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. ఒవైసీ పేద ముస్లింల కోసం ఆలోచించడం లేదని చెప్పారు. డెవలప్ మెంట్ కి ముస్లింలను దూరంగా ఉంచేది ఎంఐఎం పార్టీ అని విమర్శించారు. గత రెండు రోజులుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో జరుగుతున్న సంఘటనలు బాధాకరమని ఎంపీ రఘునందన్ రావు అన్నారు. ఒక వర్గానికి చెందిన కొంతమంది శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న మదర్సాల గురించి రేవంత్ ప్రభుత్వం ఆలోచించాలని చెప్పారు. తెలంగాణను ఇస్లామిక్ అడ్డాగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. హిందూ ధర్మం పరమత సహనాన్ని పాటించమని చెబుతోందని అన్నారు. హిందూ దేవాలయాల మీద దాడులు చేస్తే ప్రజలు ఊరుకునే పరిస్థితిలో ప్రస్తుతం లేరని అన్నారు. మతం పేరిట జరిగిన దాడులను హిందువులు ఖండించాలని.. ఆలోచించాలని చెప్పారు. రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని మదర్సాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అల్లకల్లోలంగా మారిందని ఎంపీ రఘునందన్ రావు విమర్శించారు.

# పీపీపీ విధానంతోనే వేగంగా వృద్ధి

- స్వర్ణాంధ్ర లక్ష్యాలను చేరేందుకు సులువైన మార్గం
- మూలధన వ్యయం పెరిగేలా మౌలిక వసతులపై ఖర్చు చేయండి
- అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పీపీపీ విధానంలో రాష్ట్రంలో అభివృద్ధి ప్రాజెక్టులను పెద్దఎత్తున చేపట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలు సాధించాలన్నా..., రాష్ట్రానికి పెట్టుబడులు భారీగా రావాలన్నా..., పీపీపీ విధానమే ఉత్తమ మార్గమని చెప్పారు. గతంలో తన పాలనా కాలంలో సంస్కరణలు అమలు చేశామని, అందులో భాగంగా పీపీపీ విధానాన్ని వినియోగించి మంచి ఫలితాలు రాబట్టామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు. గురువారం సచివాలయంలో పీపీపీ విధానాన్ని విస్తృతం చేసే అంశాన్ని అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు.

మౌలికవసతుల ప్రాజెక్టులకు ప్రాధాన్యత : జిల్లా ఒక యూనిట్‌గా జాతీయ రహదారులను అనుసంధానిస్తూ రహదారులు నిర్మాణం, పోర్టులు, వైద్యరంగం, పర్యాటకం, మౌలిక సదుపాయాల కల్పనలో పీపీపీ విధానానికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మొత్తం వ్యయంలో మూలధన వ్యయం వాటా మరింత పెంచేందుకు పీపీపీ విధానం దోహదం చేస్తుందని అన్నారు. రాష్ట్రం నిర్దేశించుకున్న అభివృద్ధి లక్ష్యాలకు పీపీపీ మద్దతుగా నిలుస్తుంద న్నారు.

భారత ప్రభుత్వం 'ఇండియా ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ డెవలెప్మెంట్ ఫండ్' ద్వారా రాష్ట్రాలను పీపీపీ ప్రణాళికలు రూపొందించుకునేందుకు ప్రోత్సాహిస్తుందని తెలిపారు. పీపీపీ అమలులో భూ కేటాయింపులు, అనుమతుల్లో ఆలస్యం, వివాదాలు పరిష్కరించక పోవడం వంటి సవాళ్లను అధిగమించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పీపీపీ ఒప్పందాల ను గత ప్రభుత్వం గౌరవించకపోవడం, ప్రైవేట్ భాగస్వాములను అభివృద్ధికారకులుగా చూడకపోవడం వల్ల రాష్ట్రానికి తీరని నష్టం కలిగిందన్నారు.

**పీపీపీ ప్రాజెక్టులపై ఫోకస్ :**

- రాష్ట్రంలో 1,422 కిలోమీటర్ల పొడవైన 20 రహదారులను పీపీపీ పద్ధతిలో చేపట్టేందుకు డీపీఆర్లు సిద్ధం. సాధ్యాసాధ్యాలను బట్టి దీనిని 8,893 కిలోమీటర్లకు పెంచే వీలుంది.
- నూతన ప్రాజెక్టుల నిర్మాణం, ఆవిష్కరణలకు... ఎన్ఏబీఎఫ్ఐడీ, ఎన్ఐఐఎఫ్ కింద వివిధ సంస్థల సహాయం కోరేందుకు ప్రభుత్వ నిర్ణయం.
- ఖనిజ వనరులను ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలెప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తే రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ.9 వేల కోట్లు ఆదాయం పొందే అవకాశం.
- పరిశ్రమలకు అవసరమయ్యే మౌలిక వసతుల కల్పనకు ఏపీఐఐసీ మద్దతుతో రూ.5,000 కోట్ల రుణాల సేకరణ లక్ష్యం.
- సుస్థిర ఆదాయాన్ని పెంచుకునేందుకు రాజధానిని అభివృద్ధి పరచాల్సి ఉంది.
- దేశంలో మూడవ అతిపెద్ద తీరప్రాంతాన్ని సద్వినియోగం చేసుకునేలా పర్యాటకం, లాజిస్టిక్స్ ను ప్రోత్సాహించడం.

# తనిఖీలు చేపట్టిన రైల్వే జీఎం

దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ఈరోజు అనగా ఏప్రిల్ 24, 2025న హైదరాబాద్ డివిజన్‌లోని కర్నూల్ సిటీ- సికింద్రాబాద్ సెక్షన్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ సమయంలో ఆయనతో పాటు హైదరాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ లోకేష్ విష్ణోయ్, ప్రధాన కార్యాలయం, డివిజన్ నుండి ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు. అరుణ్ కుమార్ జైన్ బాల బ్రహ్మేశ్వర జోగుళాంబ హాల్ట్ స్టేషన్ నుండి తనిఖీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రయాణీకుల సౌకర్యాలు, స్టేషన్ ఆస్తులు, స్టేషన్ పరిసర ప్రాంగణాన్ని పరిశీలించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం (ఏ.బి.ఎస్.ఎస్) లో భాగంగా రూ. 6.07 కోట్ల వ్యయంతో స్టేషన్‌లో జరుగుతున్న పునరాభివృద్ధి పనుల పురోగతిని కూడా ఆయన సమీక్షించారు. నిర్మాణ పనులు పురోగతిలోనున్నప్పుడు పాటిస్తున్న భద్రతా విధానాలు, మార్గదర్శకాలను ఆయన పరిశీలించారు.అలాగే, నిర్దేశించిన సమయంలోగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తదుపరి జనరల్ మేనేజర్ కర్నూల్‌లో నిర్మిస్తున్న కోచ్ మిడ్‌లైఫ్ రిహాబిలిటేషన్ వర్క్‌షాప్ (సి.ఎమ్.ఎల్.ఆర్)కి నూతన లైన్ అనుసంధానానికి సంబంధించిన నిర్మాణ పనులను పరిశీలించారు. కొత్త లైన్, వర్క్‌షాప్ నిర్మాణ పనుల పురోగతిని అధికారులు జనరల్ మేనేజర్‌కు వివరించారు. జనరల్ మేనేజర్ కర్నూలులో సి.ఎమ్.ఎల్.ఆర్ వర్క్ షాప్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. సి.ఎమ్.ఎల్.ఆర్ వర్క్‌షాప్ నిర్మాణ పనులకై 2013-14 సంవత్సరంలో ప్రాథమికంగా 283 కోట్ల అంచనా వ్యయంతో మంజూరు చేయబడి తరువాత దానిని రూ. 562 కోట్లకు సవరించబడింది. ఈ వర్క్‌షాప్ పూర్తయిన తర్వాత, నెలకు 50 కోచ్లను మరమ్మతు చేసే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

# 'తెల్లా తెల్లారినాదో ఊరుకోదు కన్ను సాంగ్



మల్లేశం, బలగం, 35, కోర్ట్ ... ఇలా వరుస విజయాలతో ప్రియదర్శి దూసుకుపోతోన్నారు. ప్రియదర్శి హీరోగా, రూపా కొడవయూర్ హీరోయిన్‌గా ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మాణంలో మోహనకృష్ణ ఇంద్రగంటి తెరకెక్కించిన చిత్రం 'సారంగపాణి జాతకం' ఏప్రిల్ 25న రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా ప్రమోషన్ కార్యక్రమాల్లో చిత్ర యూనిట్ బిజీగా ఉంది. బుధవారం నాడు టీం అంతా కూడా విజయవాడలో సందడి చేసింది. 'సారంగపాణి జాతకం' టీం దుర్గమ్మని దర్శించుకుని ఆశీర్వాదాలు తీసుకుంది. రేపు వైజాగ్ లో హంగామా చేయబోతున్నారు. వైజాగ్ లో ప్రీమియర్ షో కూడా ప్లాన్ చేశారు. ఇక ఇదే ఊపులో 'సారంగపాణి జాతకం' నుంచి స్పెషల్ సాంగ్‌ను రిలీజ్ చేశారు. ఈ మూవీ కథ ఏంటో చెప్పేలా సాగే ఈ 'సారంగపాణి జాతకం' థీమ్ పాట ప్రస్తుతం శ్రోతల్ని ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. ఈ 'సారంగపాణి జాతకం' థీమ్ సాంగ్‌కు రామజోగయ్య శాస్త్రి సాహిత్యాన్ని అందించారు. వివేక్ సాగర్ క్యాచీ ట్యూన్‌కు రామ్ మిర్యాల గాత్రం మరింత ఆకర్షణగా నిలిచింది. 'సారంగపాణి జాతకం' సినిమా ఎలా ఉంటుందో ఈ ఒక్క పాటలోనే చెప్పే ప్రయత్నం చేశారు.

# చిన్న సినిమాలకు అండగా నిలుస్తా

'బేబీ' లాంటి కల్ట్ బ్లాక్‌బస్టర్‌ను అందించి మరోసారి తన జడ్జ్‌మెంట్‌ను నిరూపించుకున్న నిర్మాత ఎస్‌కేఎన్. ఈ నిర్మాతకు చిన్న సినిమాలంటే ప్రేమ, గౌరవం. పెద్ద సినిమాలతో పాటు చిన్న సినిమా కూడా విజయం సాధించాలని ఆయన ఎప్పుడూ కోరుకుంటాడు. వీలున్నంత వరకు చిన్న సినిమా ప్రమోట్ అవ్వడానికి తన వంతు సహాయం అందిస్తుంటాడు. ఇప్పుడు ఈ కోవలోనే ఇటీవల సంపూర్నేష్ బాబు, సంజోష్‌లు హీరోలుగా నటించిన సోదరా ట్రైలర్ విడుదల వేడుకకు అతిథిగా హాజరైన ఎస్‌కేఎన్, ఈ చిత్రం ఓ స్పెషల్ ప్రీమియర్‌ను తను సొంతంగా థియే



టర్ బుక్ చేసుకుని, తన స్నేహితులకు, శ్రెయోభిలాషులకు ఈ సినిమా చూపిస్తానని మాటిచ్చాడు. అయితే సాధారణంగా సినీ పరిశ్రమలో మాట మీద నిలబడటం చాలా తక్కువగా ఉంటుందని, ఒకవేళ ఏదైనా సపోర్ట్ చేస్తామని చెప్పిన అది ప్రకటనల వరకు పరిమితం అవుతుందనే అపోహ కొందరిలో ఉంటుంది. అయితే ఎస్‌కేఎన్ మాత్రం తను ఒక సారి మాట ఇస్తే తప్పకుండా నేరవేరుస్తుంటాడు. ఈ కోవలోనే ఎస్‌కేఎన్ సోదరా చిత్రం స్పెషల్ ప్రీమియర్‌ను తన సొంత ఖర్చుతో అనగా గురువారం ఏప్రిల్ 24న సాయంత్రం ఏషియన్ అల్లు అర్జున్ '(ఎఎఎ) మల్టీప్లెక్స్ థియేటర్‌లో ఏర్పాటు చేశాడు. సోదరా చిత్రాం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకు రానుంది. సాధారణంగా ఎస్‌కేఎన్ ఎవరికైనా ఆపద ఉందని తెలిసినా ఆర్థికంగా ఆదుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి.

# మే 2వ వారంలో ఎర్రచీర

ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ మనవరాలు బేబీ సాయి తేజస్విని ప్రధాన పాత్ర పోషించిన చిత్రం 'ఎర్రచీర'. 'ది బిగినింగ్' అనేది ట్యాగ్ లైన్. సుమన్ బాబు స్వీయ దర్శకత్వంలో నిర్మించడమే కాకుండా ఇందులో కీలక పాత్రను పోషించారు. మదర్ సెంటిమెంట్, హారర్, యాక్షన్ బ్యాక్ డ్రాప్ తో రూపుదిద్దుకున్న ఈ సినిమా 25 ఏప్రిల్ లో రిలీజ్ కావాల్సి ఉంది. అయితే పలు సాంకేతిక కారణాలతో విడుదల వాయిదా పడింది. ఇప్పుడీ సినిమాను వేసవి కానుకగా మే రెండో వారంలో విడుదల చేయబోతున్నట్టు దర్శక నిర్మాత సుమన్ బాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ''ఈ నెల 25న రిలీజ్ కావాల్సిన ఎర్రచీర కొన్ని టెక్నికల్ కారణాలతో వాయిదా పడింది. మే నెలలో ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకుని రావడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాం. కంటెంట్ మాత్రం ఖతర్నాక్ గా ఉంటుంది. కామెడీ, హారర్, మదర్ సెంటిమెంట్, యాక్షన్ అన్నీ కలగలిపి ఎక్కడా బోర్ కొట్టకుండా సిద్ధం చేసుకున్నాం. సినిమా చూసి బయటకు వెళ్లే ప్రేక్షకులు కన్నీళ్లు పెట్టుకుని బయటికి వెళ్తారు అని చెప్పగలను.



# సెట్ అయిన వాళ్లతోనే లైనప్

టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని.. వరుస ప్రాజెక్టులతో ఎంత బిజీగా ఉన్నారో అందరికీ తెలిసిందే. తన లైనప్‌లో క్రేజీ సినిమాలు చేర్చుకుంటూ క్షణం తీరిక లేకుండా గడుపుతున్నారు. ఇప్పుడు హిట్-3 మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవుతున్నారు. అర్జున్ సర్కార్‌గా వయొలెంట్ పోలీస్ ఆఫీసర్‌గా మూవీలో కనిపించను న్నారు. ఇప్పటికే హిట్-3పై మంచి అంచనాలు ఉండగా, సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని అంతా భావిస్తున్నారు. నాని అకౌంట్ లో మరో హిట్ పక్కా అని చెబుతున్నారు. అదే సమయంలో నాని లైనప్ కోసం ఇప్పుడు జోరుగా చర్చ సాగుతోంది. ఇప్పటికే అనౌన్స్ చేసిన ప్యారడైజ్ ను త్వరలో స్టార్ట్ చేస్తామని కొద్దిరోజులుగా చెబుతున్నారు నాని. దసరాతో సూపర్ హిట్ అందించిన శ్రీకాంత్ ఓదెల.. మరోసారి ప్యారడైజ్ మూవీకి గాను నానితో వర్క్ చేస్తున్న విషయం తెలిసిందే. మే 2 నుంచి షూటింగ్ మొదలు కానుందని తాజాగా వెల్లడించారు నాని. 12వ తేదీ నుంచి తాను షూటింగ్ లో పాల్గొంటానని చెప్పారు. 2026 మార్చి 26న సినిమా రిలీజ్ కానుందని పేర్కొన్నారు. ప్యారడైజ్ తర్వాత సుజీత్ తో చేసే సినిమా మొదలు కానుందని చెప్పారు. అయితే ప్రస్తుతం సుజీత్.. పవన్ కళ్యాణ్ తో ఓజీ చేస్తున్నారు. అది కంప్లీట్ అయ్యాక.. నాని సినిమాను స్టార్ట్ చేయనున్నట్లు అర్థమవుతోంది. అదే సమయంలో దర్శకులు త్రివిక్రమ్, శేఖర్ కమ్ముల.. నాని వేర్వేరుగా సినిమాలు చేస్తారని ఎప్పటి నుంచో రూమర్స్ వస్తున్నాయి. తాను, వెంకటేష్ సర్ హీరోలుగా ఓ సినిమా చేయాలని త్రివిక్రమ్ కొన్నాళ్ల క్రితం అనుకున్నారని నాని తెలిపారు. ఇటీవల అయితే ఎలాంటి అప్‌డేట్ లేదని, ఏం జరిగిందో కూడా తెలియని అన్నారు. ఆ తర్వాత శేఖర్ కమ్ముల సర్, తాను సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నామని చెప్పారు. పలుమార్లు కథ కోసం చర్చలు కూడా జరిగాయని, కానీ సెట్ అవ్వలేదని చెప్పారు. ఇటీవల మరోసారి మీట్ అయ్యామని అన్నారు. అంటే ఆ రెండు సినిమాలు స్టోరీ డిస్కషన్ స్టేజ్ లో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే నాని లైనప్ చూసి మాత్రం ఇప్పుడు అంతా షాకవుతున్నారు.



# 'కాళాంకి బైరవుడు' ఇంటెన్స్ ఫస్ట్‌లుక్

శ్రీరాముడింట శ్రీక్రిష్ణుడంట, నివాసి చిత్రాల తరువాత గాయత్రీ ప్రొడక్షన్ నిర్మిస్తున్న చిత్రం "కాళాంకి బైరవుడు". హారర్, థ్రిల్లర్ జోనర్‌లో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో రాజశేఖర్ వర్మ, పూజ కిరణ్ హీరో, హీరొయిన్‌గా



నటిస్తున్నారు. హరి హరన్.వి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని కె.ఎన్.రావు, శ్రీనివాసరావు.ఆర్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ని రాజశేఖర్ జీవిత లాంచ్ చేశారు. హీరోని ఇంటెన్స్ లుక్‌లో పవర్ ఫుల్‌గా ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అదిరిపోయింది. ఈ చిత్రం లో ఆమని, రితిక చక్రవర్తి, నాగ మహేష్, బలగం జయరాం, భవ్య, మహమద్ బాషా, బిల్లి మురళి నటిస్తున్నారు.

# 'ప్రేమంటే' థ్రిల్లింగ్ షెడ్యూల్ పూర్తి

ఎక్సయిటింగ్ లైనప్‌తో అలరిస్తున్న ప్రియదర్శి, రానా దగ్గుబాటి, జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్ మోహన్ రావు క్రేజీ కొలాబరేషన్‌లో చేస్తున్న సినిమా 'ప్రేమంటే'."థ్రిల్-యూ ప్రాప్తిరస్తు" అనేది ట్యాగ్‌లైన్. ట్యాలెంట్ యాక్టర్ ఆనంది, ప్రముఖ యాంకర్ సుమ కనకాల ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ తో నవనీత్ శ్రీరామ్ డైరెక్టర్ గా డెబ్యు



చేస్తున్నారు. ప్రతిష్టాత్మక టైమ్స్ పవర్ ఉమెన్ 2024 అవార్డు గ్రహీతగా గుర్తింపు పొందిన తర్వాత జాన్వి నారంగ్ ఫస్ట్ ప్రొడక్షన్ వెంచర్ ఇది. తాజాగా ఈ చిత్రం థ్రిల్లింగ్ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. ప్రధాన తారాగణం పాల్గొన్న ఈ షెడ్యూల్ చాలా కీలకమైన సన్నివేశాలు చిత్రీకరించారు. నారాయణ్ దాస్ నారంగ్ ఆశీస్సులతో, ఈ చిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు, స్పిరిట్ మీడియా దీనిని సమర్పిస్తోంది. ఈ చిత్రం ఎక్సయిటింగ్ సినిమా ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది.

# మే1 నుంచి 'బ్రొమాన్స్' స్ట్రీమింగ్

ఇటీవల థియేటర్స్‌లో విడుదలై ప్రేక్షకాదరణ పొందిన హాస్యభరిత చిత్రం 'బ్రొమాన్స్' ఇప్పుడు ప్రముఖ ఓటీటీ మాధ్యమం సోనీ లివ్‌లో మే 1 నుంచి సోనీ లివ్‌లో ప్రత్యేకంగా స్ట్రీమింగ్ కానుంది. హాస్యం, యాక్షన్, డ్రామా, స్నేహంపై, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగ సన్నివేశాలతో ఈ మలయాళ సినిమా తెరకెక్కింది. థియేటర్స్‌లో ఈ సినిమాను చూడలేక పోయినవారు ఆ మ్యాజిక్‌ను ఇప్పుడు మీ ఇంట్లోనే చూసి ఆస్వాదించవచ్చు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు అరుణ్ డి.జోస్ మాట్లాడుతూ "బ్రొమాన్స్' చిత్రాన్ని థియేటర్స్‌లో వీక్షించి తమ ప్రేమాభిమా నాలను అందించిన ప్రేక్షకులను ఎప్పటికీ మరచిపోలేను. ఇది అందరి హృదయాలను హత్తుకున్న ఫ్రెండ్ షిప్ స్టోరి. చక్కటి డ్రామా, సస్పెన్స్ వంటి చాలా ఎలిమెంట్స్‌ను ఇందులో మనం చూడొచ్చు. అందుకనే ప్రేక్షకులకు సినిమా ఎంతగానో నచ్చింది. కనిపించకుండా పోయిన ఓ స్నేహితుడిని వెతికే స్నేహితుల కథ. మే 1నుంచి సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుండం ఆనందంగా ఉంది. దీంతో ఈ చిత్రం మరింత మంది పేక్షకుల హృదయాలను ఆకట్టుకుంటుందనటంలో సందేహం లేదు" అన్నారు. అరుణ్ డి.జోస్ దర్శకత్వంలో తెరకెక్కిన 'బ్రొమాన్స్' చిత్రం బింటో అనే యువకుడి కోణంలో కథ నడుస్తుంది. అతను తన సోదరుడి స్నేహితులతో కలిసి కనిపించకుండా పోయిన తన సోదరుడిని వెతకటానికి ప్రయత్నిస్తాడు. కథంతా ఓ రాత్రిలోనే జరుగుతుంది.



# 'కొరగజ్జ'తో ప్రయోగం చేసే అవకాశం

త్రివిక్రమ సినిమాస్, సక్సెస్ ఫిల్మ్స్ బ్యానర్‌పై సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత సుధీర్ అత్తవర్ దర్శకత్వం వహించిన చిత్రం 'కొరగజ్జ'. కర్ణాటక, కేరళలోని కరావళి (తులునాడు) ప్రాంతంలో, ముంబైలోని కొన్ని ప్రదేశాలలో పూజించబడే ప్రధాన దేవత కొరగజ్జ చుట్టూ ఈ కథ తిరుగుతుంది. సుధీర్ అత్తవర్‌తో కలిసి పనిచేస్తున్న మ్యూజిక్ డైరెక్టర్ గోపీ సుందర్ ఈ ప్రాజెక్ట్‌ను ఓ ప్రత్యేక అనుభవంగా చెబుతున్నారు. ఈ చిత్రంతో తాను మ్యూజిక్‌లో సరికొత్త ప్రయోగాల్ని చేశానని తన వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి పంచుకున్నారు. 'ఈ చిత్రానికి



సంగీతం కంపోజ్ చేయడానికి ఎంతో రీసెర్చ్ చేయాల్సి వచ్చింది. సంగీతంలో కొత్త ప్రయోగాల్ని చేయాల్సి వచ్చింది. గత చరిత్రను తెలుసుకోవాల్సి వచ్చింది. అందుకే కాస్త ఎక్కువ సమయం పట్టింది. నాటి ఆచారాలను, సంప్రదా యాల్ని అర్థం చేసుకున్న తర్వాత నాకు ఈ ట్యూన్స్ వచ్చాయి. దర్శకుడికి నా పని నచ్చినందుకు, నేను ఇచ్చిన మ్యూజిక్ నచ్చినందుకు సంతోషంగా ఉంది. 'కొరగజ్జ' కథాంశం కొత్త సంగీతాన్ని అన్వేషించడానికి, కొత్త శైలిని కనిపెట్టడానికి నాకు వీలు కల్పించింది. ఈ చిత్రం నాకు ఎంతో సవాలుగా అనిపించింది' అని అన్నారు. "కాంతార" సినిమా కంటే ఎంతో భిన్నంగా ఉంటుందని దర్శకుడు వెల్లడించారు. వేల దేవతలకు నిలయమైన కర్ణాటక, కేరళ గొప్ప సాంస్కృతిక వారసత్వంలో 'కాంతార' ఒకరిని మాత్రమే చూపించింది. దీనిపై ఈ.పి. విద్యాధర్ శెట్టి సహాయంతో దర్శ కుడు సుధీర్ అత్తవర్ పరిశోధన చేశారు. 'కాంతార' తర్వాత ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రం మల్టీ లాంగ్వేజెస్‌లో విడుదల కానుంది.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**